

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 103 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 19 ఆగస్టు 2025 | వెల : 4/-

### రేవంత్ చేతకానితనం వల్లే పరిశ్రమలు

## పారిపోతున్నాయి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రేవంత్ చేతకాని పాలనతో రూ. 2,800 కోట్ల కేన్స్ పెట్టుబడి గుజరాత్‌కు తరలిపోయింది
- ప్రత్యక్షంగా 2 వేలమంది తెలంగాణ యువత ఉద్యోగాలకు రేవంత్ సర్కార్ గండికొట్టింది
- ఢిల్లీకి ఏటీఎంలా రాష్ట్రాన్ని వాడుకోవడమే కాంగ్రెస్ ఏకైక అజెండా




హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత, సీఎం రేవంత్ రెడ్డి చేతకాని పాలనతో పరిశ్రమలు తెలంగాణ నుంచి పారిపోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్ చేతకాని పాలనతో రూ. 2,800 కోట్ల కేన్స్ పెట్టుబడి గుజరాత్‌కు తరలిపోయిందని విమర్శించారు. ప్రత్యక్షంగా 2 వేలమంది తెలంగాణ యువత ఉద్యోగాలకు రేవంత్ సర్కార్ గండికొట్టిందని ధ్వజమెత్తారు. పదేళ్ల బీఆర్ఎస్ శ్రమ.. - మిగతా3లో



## ప్రధాని మోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్

- అలాస్కా భేటీపై నేతల చర్చ..!
- పుతిన్-ట్రంప్ సమావేశం భారత్‌పై ప్రభావం అసంపూర్ణంగా ఉన్నాయి.
- ఉక్రెయిన్ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని భారత్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.
- పుతిన్-ట్రంప్ మధ్య చర్చలు ఎలాంటి ఫలితాలను ఇవ్వకపోతే.. భారత్ మరిన్ని సుంకాలకు సిద్ధంగా ఉండాలని ట్రంప్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ హెచ్చరించారు.

## 'తెలంగాణలోనూ ఓట్ చోరీ'..

# వారి భరతం పడతాం

- ఓట్ చోరీ అంశంలో తప్పు చేసినవారిని వదిలేసి.. తప్పును ప్రశ్నించిన రాహుల్ గాంధీని ఎన్నికల కమిషన్ అఫిడవిట్ అడుగుతోంది
- రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. దేశంలో ఏ రాష్ట్రం చేయని పనిని తెలంగాణలో మేం చేసి చూపించాం
- పక్కా ప్రణాళిక ప్రకారం శాస్త్రీయంగా కులగణన చేసి చూపించాం
- మతం ముసుగులో బహుజనుల రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారు.
- రాహుల్ గాంధీపై కోపం ఉంటే ఆయనపై చూపండి.. ఆయన సిద్ధాంతాలపై చూపొద్దు.
- అంబేద్కర్ పుట్టిన గడ్డ మీద రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారు
- ఓట్లతో మహారాష్ట్రలో బీజేపీ అధికారంలోకి వచ్చింది.



హైదరాబాద్

'బీహార్‌లోనే కాదు.. తెలంగాణలో ఓటు చోరీ చేసేందుకు కుట్ర జరుగుతోంది. ఆ కుట్ర చేసేవారి భరతం పడదాం' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఓట్ చోరీ అంశంలో తప్పు చేసినవారిని వదిలేసి..తప్పును ప్రశ్నించిన రాహుల్ గాంధీని ఎన్నికల కమిషన్ అఫిడవిట్ అడుగుతోంది. ఇది ఎంతవరకు న్యాయమని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. సోమవారం రవీంద్ర భారతి వేదికగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్.. రాహుల్ గాంధీ ఆరోపణలకు ఏడు రోజుల్లో సమగ్ర అఫిడవిట్ సమర్పించాలన్న ఈసీ ఆదేశాలపైవిధంగా స్పందించారు. 'ఆనాడే బహుజనుల సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. గత ప్రభుత్వం ఖిలాషాపూర్ కోటను మైనింగ్ పేరుతో చరిత్రను కాలగర్భంలో కలిపేందుకు కుట్ర చేసింది. ఆనాడు కోటపైకి - మిగతా3లో

## 2040కల్లా జాబిల్లిపై త్రివర్ణ పతాకం

- 'వ్యోమ్మిత్ర' అనే రోబోతో ఆ యాత్రను చేపట్టబోతున్నాం
- ఆ తర్వాత 2027లో భారత్ నేతృత్వంలో తొలి మానవ అంతరిక్ష యాత్ర
- 2035కల్లా మనకూ సొంత అంతరిక్ష స్టేషన్ ఉంటుంది
- 2040లో భారత వ్యోమగామి చంద్రునిపై సగర్వంగా భారత జెండా ఎగరేస్తారు
- కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్




## చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ తొలగించండి

- ప్రధానికి మంత్రి తుమ్మల లేఖ
- రాష్ట్ర హస్తకళల పరిశ్రమకు ఊపిరిలాంటి చేనేత రంగం
- కేంద్ర ప్రభుత్వం విధించిన 5 శాతం జీఎస్టీతో ప్రస్తుతం ఆ రంగం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటోంది
- వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పించే ఈ రంగం.. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులకు జీవనాధారమైంది
- జీఎస్టీ వల్ల నష్టపోతున్న నేతన్నలు తమ సంప్రదాయ వృత్తిని వదిలి వలస వెళ్లాల్సిన పరిస్థితి వస్తోంది.

హైదరాబాద్

చేనేత ఉత్పత్తులపై వెంటనే జీఎస్టీ తొలగించాలని కోరుతూ ప్రధాని మోదీకి తెలంగాణ చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. కేంద్ర హస్త కళలు, చేనేత మంత్రిత్వ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కూడా లేఖ పంపారు. రాష్ట్ర హస్తకళల పరిశ్రమకు ఊపిరిలాంటి చేనేత రంగం, చేనేత ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం విధించిన 5 శాతం జీఎస్టీతో ప్రస్తుతం ఆ రంగం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటోందని ప్రధాని, - మిగతా3లో





## వారిని విధుల్లోకి తీసుకునే అంశాన్ని పరిశీలించండి

- డెస్క్ జాబ్ లేక రక్షణ సేవలకు సంబంధించిన ఇతర విధుల్లోకి తీసుకునేలా ఏదైనా పథకాన్ని తీసుకువచ్చే యోచన చేయాలి
- వైకల్యం వంటివి సంభవిస్తే.. దానిని ఎదుర్కోవడానికి బీమా రక్షణ కల్పించే అంశాన్ని పరిశీలించాలి : కేంద్రానికి సుప్రీం సూచన

## విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తిరుచ్చి శివ?


- విపక్ష ఇండియా కూటమి కూడా తమ అభ్యర్థిని బరిలోకి దింపేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది
- రాజ్యసభ ఎంపీ తిరుచ్చి శివను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా 'ఇండియా' కూటమి ప్రకటించే అవకాశాలు



## రాజకీయ పార్టీల్లో

# అనిశ్చితి?

- నాటకంలో ఒక ఎపిసోడ్ ముగిసిందనుకునే లోపు మరో ఎపిసోడ్ కు తెర లేవడం జరుగుతూనే ఉంది.
- పరిస్థితులు ఎప్పుడూ ఏ విధంగా మార్పులు చెందుతాయో అర్థం కానీ పరిస్థితి.
- గడిచిన ఏడాది కాలంలో పరిస్థితి వేరు.. ఈ నెల రోజుల్లో మారిన సమీకరణాలు వేరు
- ఒక్కో ఇష్యూ తెరమీదకు వచ్చి అట్టే మాయమైపోతున్న తీరు ఆశ్చర్యం కలుగుతుంది




హైదరాబాద్

రాజకీయాలు అందరికీ ఒక పట్టానా అర్థం కానీ బ్రహ్మ పదార్థం. ఈ రంగంలో రోజు, రోజుకు మార్పులు చోటుచేసుకుంటున్నాయి. నాటకంలో ఒక ఎపిసోడ్ ముగిసిందనుకునే లోపు మరో ఎపిసోడ్ కు తెర లేవడం జరుగుతూనే ఉంది. అలాగే అన్ని పార్టీల్లో ఒకేవిధమైన సమస్య పొడసూపడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. వీటిలో కొన్నిటికి నాయకులు కారణమైతే, మరికొన్ని పరిస్థితులు కారణమవుతాయి. పరిస్థితులు ఎప్పుడూ ఏ విధంగా మార్పులు చెందుతాయో అర్థం కానీ పరిస్థితి. గడిచిన ఏడాది కాలంలో పరిస్థితి వేరు. ఈ నెల - మిగతా3లో

## అభివృద్ధిని ప్రచారం చేసే బాధ్యత సోషల్ మీడియా వారియర్లదే



- భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
- నిబద్ధతగా పనిచేసే సోషల్ మీడియా వారియర్లకు సంపూర్ణ గౌరవం, గుర్తింపుతోపాటు తగిన సాయం కూడా
- తటస్థ ఓటర్లు సహాయక సంఘాలు, వాట్సాప్ గ్రూపులు, చానళ్లు సృష్టించి వారికి మన పోస్టులు చేరేవిధంగా చూడాలి
- అదేవిధంగా తప్పుడు ప్రచారాలను ఖండించాలి
- వాస్తవ పోస్టులను పొందుపరచాలి

కోదాడ

కాంగ్రెస్ ప్రభుత్వం కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలలో వందల కోట్ల రూపాయలతో చేస్తున్న అభివృద్ధి గురించి విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన బాధ్యత సోషల్ మీడియా వారియర్లదేనని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ మేళ్లచెరువు కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో రెండు నియోజకవర్గాల సోషల్ మీడియా వారియర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు నియోజకవర్గాలలో దవాఖానలు, రోడ్లు, సాగు నీరు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, ఎత్తిపోతల పథకాలు తదితర అభివృద్ధి పనులపై ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్‌స్టా, వాట్సాప్‌లలో పోస్టులు పొందుపర్చి క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కలిగించే విధంగా - మిగతా3లో

# ప్రధాని మోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ట్రంప్‌తో అలాస్కాలో జరిగిన సమావేశం గురించి ప్రధాని మోదీకి వివరించారు. ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా పుతిన్‌తో జరిగిన సంభాషణ గురించి వెల్లడించారు. ట్రంప్‌తో జరిగిన సమావేశం గురించి సమాచారాన్ని తెలియజేసినందుకు పుతిన్‌కు మోదీ ధన్యవాదాలు తెలిపారు. ఉక్రెయిన్ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని భారత్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయంలో భారత్ అన్ని ప్రయత్నాలకు మద్దతు ఇస్తుందని.. రాబోయే రోజుల్లో చర్చల కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆగస్టు 15న అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమైన విషయం తెలిసిందే.

ఈ భేటీలో కాల్పుల విరమణపై చర్చించారు. అయితే, రష్యా-ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో కాల్పుల విరమణ అమలుపై ఏకాభిప్రాయానికి రాలేదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యా నుంచి చమురు కొనుగోలు కోసం భారతదేశంపై



50 శాతం సుంకం విధించిన సమయంలో సమావేశం జరిగింది. సుంకాలపై భారత్ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. అగ్రరాజ్యం చర్యలు అన్యాయం, అసంబద్ధమని పేర్కొంది. అయితే, జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు చర్యలు తీసుకుంటామని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ తెలిపింది. రష్యా అధ్యక్షుడు, ప్రధాని మోదీ మధ్య జరిగిన సంభాషణలను పరిశీలిస్తే.. అమెరికా సుంకాలకు వ్యతిరేకంగా రష్యా భారత్‌తోనే ఉందని స్పష్టంగా తెలుస్తున్నది.

పుతిన్-ట్రంప్ సమావేశం భారత్‌పై ప్రభావం అసంపూర్ణంగా ఉన్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు కోసం భారత్‌పై తాను విధించిన 25 శాతం అదనపు సుంకం ప్రభావం కనిపించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక సందర్భాల్లో చెప్పారు. పుతిన్-ట్రంప్ మధ్య చర్చలు ఎలాంటి ఫలితాలను ఇవ్వకపోతే.. భారత్ మరిన్ని సుంకాలకు సిద్ధంగా ఉండాలని ట్రంప్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ హెచ్చరించారు. ఈ పరిస్థితుల్లో అలాస్కా సమావేశం తర్వాత భారతదేశం అతిపెద్ద ఎగుమతి కేంద్రం (అమెరికా)తో వాణిజ్య వివాదం మరింత కొనసాగే అవకాశం ఉంది. అయితే, డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ఒక ప్రశ్నకు సమాధానంగా భారత్‌పై మరిన్ని సుంకాలు విధించాల్సి వస్తే.. తాను ఖచ్చితంగా చేస్తానని, అలా చేయాల్సిన అవసరం లేకపోవచ్చునని పేర్కొన్నారు.

# వర్ష బీభత్సం.. రెండు రోజులు రెడ్ అలర్ట్..
# విద్యాసంస్థలకు సెలవు

**ముంబై:** ముంబైలో వరుసగా మూడవ రోజు సోమవారం కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణశాఖ నగరంతో పాటు చుట్టుపక్కల జిల్లాలకు రెండు రోజుల పాటు రెడ్ అలర్ట్ జారీ చేసింది. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. వాహనదారులు తెగ ఇబ్బందులు పడుతున్నారు. ముంబైలోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ సోమవారం సెలవు ప్రకటించింది. భారీ వర్షం కారణంగా పలు రోడ్లు జలమయం అయ్యాయి. అంధేరి సబ్వే , లోఖండ్వాలా కాంప్లెక్స్ తదితర లోతట్టు ప్రాంతాలలో నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. సబర్బన్ రైళ్లు 15 నుండి 20 నిమిషాలు ఆలస్యంగా నడుస్తున్నాయని అధికారులు తెలిపారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ముంబైతో పాటు సమీప జిల్లాలైన థానే, రాయ్‌గడ్‌లలో మంగళవారం కూడా భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ముంబై నగరంలోని కొన్ని ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షానికి దృశ్యమానత తగ్గిందని, వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిందని వాహనదారులు తెలిపారు. వర్షం కారణంగా పలు రోడ్లు నీట మునిగాయి. అంధేరి సబ్‌వే, లోఖండ్‌వాలా కాంప్లెక్స్ ప్రాంతాలలో నీరు నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ముంబై జీవనాధారంగా పరిగణించే సబర్బన్ రైళ్లు



నెమ్మదిగా నడుస్తున్నట్లు అధికారులు, ప్రయాణికులు తెలిపారు. శనివారం నుండి నగరంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం ఉదయం 9 గంటల నుండి వర్షాల తీవ్రత మరింత పెరిగిందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

# కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌పై అభిశంసన!

న్యూఢిల్లీ: ఓట్ల చోరీ విషయంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమైన ఇండియా కూటమి.. మరో కీలక నిర్ణయం తీసుకునే యోచనలో ఉంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ %+ఖుఅవవంస్త్ర ఖబుఖుతీ%పై అభిశంసనకు నోటీసులు ఇచ్చే దిశగా ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. తాజాగా.. ఓట్ల చోరీ ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు ఇవ్వాలని, లేకుంటే దేశానికి క్షమాపణలు చెప్పాలని రాహుల్ గాంధీకి సీఈసీ అల్టిమేటం జారీ చేసిన సంగతి తెలిసిందే. లోక్‌సభ ఎన్నికలు, తదనంతరం జరిగిన పలు రాష్ట్రాల ఎన్నికల్లో.. ఓట్ల దొంగతనం జరిగిందని, లక్షల కొద్దీ ఓట్ల తొలగింపు ద్వారా బీహార్‌లోనూ ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్ ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలో.. కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఘాటుగానే బదులిస్తోంది. తాజాగా సీఈసీ జ్ఞానేష్ కుమార్ ఆదివారం మీడియా సమావేశం నిర్వహించి మరీ విపక్షాల ఆరోపణలను తిప్పి కొట్టారు.




వారం రోజుల్లో ఆరోపణలపై అఫిడవిట్‌ను సమర్పించాలని, లేకపోతే ఆరోపణలకుగానే పరిగణించి తదుపరి చర్యలకు వెళ్తామని.. లేకుంటే దేశానికి క్షమాపణలు చెప్పాలని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి అన్నారు. అయితే సోమవారం పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు.. సభల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ఉపరాష్ట్రపతి అభ్యర్థి గురించి చర్చించేందుకు ఇండియా కూటమి నేతలు మల్లికార్జున ఖర్గే ఆఫీస్‌లో భేటీ అయ్యారు. ఈ క్రమంలో సీఈసీపై అభిశంసన అంశం ప్రస్తావనకు వచ్చినట్లు పలు జాతీయ మీడియా చానెల్స్ కథనాలు ఇచ్చాయి. అయితే.. ఈ భేటీ అనంతరం కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ సయ్యద్ నసీర్ హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ.. "భేటీలో అలాంటిదేం ప్రస్తావనకు రాలేదన్నారు. ఒకవేళ అలాంటి అవసరమే పడితే.. కచ్చితంగా చేస్తాం. ప్రజాస్వామ్యబద్ధంగా మాకున్న అన్ని ఆయుధాలను ప్రయోగిస్తాం" అని స్పష్టత ఇచ్చారాయన. ఇదిలా ఉంటే.. సీఈసీ అనే రాజ్యాంగ హోదా ప్రతిష్టను జ్ఞానేష్ కుమార్ దిగజారుస్తున్నాడనంటూ విపక్ష పార్టీల ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో ఇవాళ ఆందోళనకు దిగాయి. బీజేపీకి సీఈసీ అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, తక్షణమే ఆయన రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. దీంతో.. ఇండియా కూటమి సీఈసీపై అభిశంసన నోటీసులు ఇచ్చే అవకాశాలు ఉన్నట్లే కనిపిస్తోంది.

# అందుకే భారత్‌పై సుంకాలు.. చైనా, ఈయూ దేశాలకు మినహాయింపు

రష్యా నుంచి ఆయిల్ కొనుగోళ్లు జరుపుతుందని.. తద్వారా ఉక్రెయిన్ యుద్ధంలో పరోక్షంగా ఆర్థిక సాయం అందిస్తోందని ఆరోపిస్తూ ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై ఏకంగా 50 శాతం సుంకాలు(25 శాతం పెనాల్టీతో కలిపి) విధించింది. ఈ నిర్ణయాన్ని భారత్ తీవ్రంగా తప్పుబడుతూ.. అదే పని చేస్తున్న చైనా, ఈయూల విషయంలో మినహాయింపు దేనికని అమెరికాను నిలదీసింది. దీనికి తోడు చైనా విషయంలో ట్రంప్ ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంపైనా పలు అనుమానాలు వ్యక్తం చేసింది. అయితే.. అమెరికా చైనాను ఎందుకు మినహాయించింది? ఇండియాపై భారీ టారిఫ్‌లు ఎందుకు? అనే ప్రశ్నలకు అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రుబియో వివరణ ఇచ్చారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆయనకు ఈ ప్రశ్నలు ఎదురు కావడంతో ఆయన వివరణ ఇచ్చారు. "భారత్, చైనాలు రష్యా నుంచి చమురు కొనుగోలు జరిపే దేశాలే. ఆ రెండు మాస్కోకు ప్రధాన భాగస్వాములే. అందులో ఎలాంటి సందేహాలు అక్కర్లేదు. కానీ, భారత్‌తో పోలిస్తే చైనా పరిస్థితులు అందుకు కాస్త భిన్నంగా ఉన్నాయి.. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేసి లాభపడుతోంది. అదే రష్యా నుండి చమురు కొనుగొలు చేసి.. దాన్ని శుద్ధి చేసి ప్రపంచ మార్కెట్‌కు చైనా విక్రయిస్తోంది. ఒకవేళ.. చైనా మీద మీద గనుక అదనపు సుంకాలు విధించాల్సి వస్తే ఆ ప్రభావంతో ప్రపంచ చమురు ధరలపై



తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉంది" అని రుబియో వ్యాఖ్యానించారు. చైనాలో శుద్ధి అవుతున్న రష్యా చమురు గ్లోబల్ మార్కెట్‌లోకి వెళ్తోంది. ఒకవేళ చైనాపై అదనపు సుంకాలుగానీ, ఆంక్షలుగానీ విధించాల్సి వస్తే.. శుద్ధి చేసిన ఆ చమురు ప్రపంచ మార్కెట్‌కు అందదు. చమురు కొనుగోలు చేసే దేశాలు అధిక ధరలు చెల్లించాల్సి వస్తుంది. లేదంటే.. ప్రత్యామ్నాయ వనరులు వెతకాల్సి ఉంటుంది. అంతెందుకు.. చైనా నుంచి శుద్ధి చేయబడిన చమురును యూరప్ దేశాలే కొనుగోలు చేస్తున్నాయి. అదే సమయంలో.. యూరప్ దేశాలు స్వయంగానూ చమురు, సహజ వాయువును రష్యా నుంచి కూడా కొనుగోలు చేస్తున్నాయి. ఇంతకు ముందు.. చైనా, అమెరికాపై వంద శాతం సుంకాలు విధించాలనే సెనెట్ బిల్లు ప్రతిపాదనపై యూరోపియన్ దేశాలు పరోక్షంగా ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ ఆందోళన్నింటిని పరిగణనలోకి తీసుకునే ఆ పని చేయడం లేదు అని అన్నారాయన.

మరి ఐరోపా దేశాలపై సుంకాలు?

మరి రష్యా నుంచి చమురు, సహజ వాయువును కొనుగోలు చేస్తున్న యూరప్ దేశాలపై సుంకాలు విధిస్తారా? అనే ప్రశ్నకు రూబియో బదులిచ్చారు. యూరప్ నేరుగా ఆంక్షలు, సుంకాల విధింపు గురించి నా దగ్గర స్పష్టమైన సమాచారం లేదు. కానీ, పరోక్షంగా విధించే అవకాశాలు మాత్రం లేకపోలేదని అన్నారాయన. ఈ విషయంలో యూరోపియన్ దేశాలతో టిట్ ఫర్ టాట్ తరహా వాదనలు చేయడం నాకు ఇష్టం లేదు. కానీ, ఈ సమస్యను పరిష్కరించడంలో యూరోప్ నిర్మాణాత్మక పాత్ర పోషించగలదని మాత్రం నమ్ముతున్నా అని రుబియో అభిప్రాయపడ్డారు.

## విపక్ష ఇండియా కూటమి
## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తిరుచ్చి శివ?

వచ్చే నెల 9న జరిగే ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎన్‌డీఏ కూటమి తమ అభ్యర్థిని ప్రకటించిన విషయం తెలిసిందే. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67)ను తమ అభ్యర్థిగా బీజేపీ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో ఎంపిక చేసినట్టు కూటమికి నేతృత్వం వహిస్తున్న బీజేపీ ఆదివారం వెల్లడించింది. అయితే, విపక్ష ఇండియా కూటమి కూడా తమ అభ్యర్థిని బరిలోకి దింపేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగానే ఇవాళ విపక్ష కూటమి పార్టీలు సమావేశమయ్యాయి. ఈ సమావేశంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తమిళనాడుకు చెందని డీఎంకే పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీ తిరుచ్చి శివ పేరును ఆ పార్టీ ప్రతిపాదించినట్లు సమాచారం. ప్రస్తుతం డీఎంకే కీలక భాగస్వామిగా ఉన్న విషయం తెలిసిందే. దీంతో రాజ్యసభ ఎంపీ తిరుచ్చి శివను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా 'ఇండియా' కూటమి ప్రకటించే అవకాశాలున్నాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. తమిళనాడు నుంచి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎన్‌డీయే ప్రకటించడంతో, అదే తమిళనాడు నుంచి డీఎంకే అభ్యర్థిని దించడం ద్వారా బీజేపీ వ్యూహాన్ని తిప్పికొట్టాలని విపక్ష కూటమి భావిస్తోంది. అయితే, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది

## 2040కల్లా జాబిల్లిపై త్రివర్ణ పతాకం



**ఇంటర్నెట్ డెస్క్:** 2040లో భారత్ సొంతంగా చేపట్టే అంతరిక్ష యాత్రలో భారత వ్యోమగామి చంద్రుడిపై అడుగుపెట్టి త్రివర్ణ పతకాన్ని ఎగరవేసి వికసిత్ భారత్ ఖ్యాతిని చాటుతారని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. ఇందులో భాగంగా 2026లో మానవరహిత అంతరిక్ష యాత్ర చేపట్టడానికి భారత్ చర్యలు తీసుకుంటుందని.. 'వ్యోమ్మిత్ర' అనే రోబోతో ఆ యాత్రను చేపట్టబోతున్నామని వెల్లడించారు. ఆ తర్వాత 2027లో భారత్ నేతృత్వంలో తొలి మానవ అంతరిక్ష యాత్ర నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 2035కల్లా మనకూ సొంత అంతరిక్ష స్టేషన్ ఉంటుందన్నారు. 2040లో భారత వ్యోమగామి చంద్రునిపై సగర్వంగా భారత జెండా ఎగరేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. 2014లో ప్రధానిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మోదీ అంతరిక్ష సంస్కరణలను చేపట్టారన్నారు.

**శుక్లాపై చర్చ..ప్రతిపక్షాల వాకౌట్**

లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ భారత వ్యోమగామి శుక్లా గురించి ప్రసంగిస్తున్న సమయంలో ప్రతిపక్షాలు బిహార్ ఓటరు జాబితాలో సవరణలను వ్యతిరేకిస్తూ..నినాదాలు చేశారు. శుక్లాపై ప్రసంగం పూర్తి కాకముందే సభ నుంచి వాకౌట్ చేయడం గమనార్హం. ప్రతిపక్షాల తీరును ఎన్డీఏ నేతలు తీవ్రంగా విమర్శించారు. దేశం అభివృద్ధి చెందడం, ముందుకు వెళ్లడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదని అందుకే ఈ విధంగా ప్రవర్తిస్తారని..ఇది ఏమాత్రం అమోదయోగ్యం కాదని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ మాత్రం సోషల్ మీడియా వేదికగా శుక్లా ఘనతను ప్రశంసించారు. ఆయన అంతరిక్ష యాత్ర దేశానికి గర్వ కారణమని కొనియాడారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో(ఐఎస్ఎస్) ఆయన.. మానవాళికి ప్రయోజనం కలిగించే అనేక ప్రయోగాలను నిర్వహించారన్నారు. సమావేశం మధ్యలో విపక్ష ఎంపీలు నినాదాలు చేయడంపై స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. సభల్లో ప్రతిపక్ష నేతలు అర్థవంతమైన ప్రశ్నలు అడిగితే ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది కానీ ఇలా కాదని చురకలు అంటించారు. సభను మధ్యలో నిలిపివేసేలా నిరసనలు చేపట్టడం సరైన చర్య కాదన్నారు.

## వారిని విధుల్లోకి తీసుకునే అంశాన్ని పరిశీలించండి



**ఇంటర్నెట్‌డెస్క్:** శిక్షణలో దివ్యాంగులై కోలుకున్న క్యాడెట్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కేంద్ర ప్రభుత్వం, భద్రతా దళాలు తమ స్పందనను తెలపాలని సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. వారిని తిరిగి విధుల్లోకి తీసుకునే అంశాన్ని పరిశీలించాలని సూచించింది. వారిని డెస్క్ జాబ్ లేక రక్షణ సేవలకు సంబంధించిన ఇతర విధుల్లోకి తీసుకునేలా ఏదైనా పథకాన్ని తీసుకువచ్చే యోచన చేయాలని చెప్పింది. వివిధ సైనిక సంస్థల్లోని క్యాడెట్ల పరిస్థితులపై అత్యున్నత న్యాయస్థానం సుమోటోగా తీసుకొని విచారణ జరిపింది. వారికి మరణం, వైకల్యం వంటివి సంభవిస్తే.. దానిని ఎదుర్కోవడానికి బీమా రక్షణ కల్పించే అంశాన్ని పరిశీలించాలని, ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని కూడా పెంచాలని పేర్కొంది. గతంలో ఉన్నతస్థాయి సైనిక సంస్థలైన నేషనల్ డిఫెన్స్ అకాడమీ, ఇండియన్ మిలిటరీ అకాడమీ వంటి వాటిల్లో శిక్షణ పొందిన క్యాడెట్ల సమస్యలపై వచ్చిన మీడియా కథనం ఆధారంగా ఈ విచారణ జరిగింది. దాని ప్రకారం.. 1985 నుంచి వైద్యపరమైన కారణాలతో 500 మంది క్యాడెట్లు విధులకు దూరమయ్యారు. వారికి వస్తోన్న ఎక్స్‌గ్రేషియాకు.. వైద్య బిల్లులకు పొంతన లేదని పేర్కొంది.

## లేహ్‌లో ఫుడ్ పాయిజనింగ్..
## 100 మంది బాలీవుడ్ ఫిల్మ్ వర్కర్లకు అస్వస్థత

**లేహ్ :** జమ్మూకశ్మీర్‌లోని లేహ్‌లో కలుషిత ఆహారం తిని 100 మంది సినీ కార్మికులు అస్వస్థత గురయ్యారు. ప్రస్తుతం ఆ ఫిల్మ్ యూనిట్ వర్కర్ల ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు అధికారులు చెప్పారు. ఆదివారం రాత్రి వేళ ఎస్ఎన్ఎం ఆస్పత్రికి ఆ పేషెంట్లకు తీసుకువచ్చారు. తీవ్రమైన కడుపునొప్పి, తలనొప్పి, వాంతులు అవుతున్నట్లు ఆ వర్కర్లు ఫిర్యాదు చేశారు. బాలీవుడ్ సినిమా షూటింగ్ కోసం ఆ బృందం లేహ్‌లో ఉన్నది. ఆ కార్మికులు ఎవరూ స్థానికులు కాదు. ఆ లొకేషన్‌లో సుమారు 600 మంది భోజనం చేసినట్లు తెలుస్తోంది. ఘటన జరిగిన ప్రదేశం నుంచి ఆహార శ్యాంపిళ్లను విశ్లేషణ కోసం సేకరించారు. ఫుడ్ పాయిజనింగ్ జరిగినట్లు ఆస్పత్రి డాక్టర్లు చెబుతున్నారు. చాలా మంది రోగులను డిశ్చార్జ్ చేసినట్లు డాక్టర్ తెలిపారు.

# ‘తెలంగాణాలోనూ ‘ఓట్ చోరీ’.. వారి భరతం పడతాం‘

-మొదటిపేజీ తరువాయి

వెళ్లి చూసి కోటను కాపాడి చారిత్రక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని చెప్పాం. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్ ను తీర్చిదిద్దే నాయకత్వాన్ని గాంధీ కుటుంబం అందించింది. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ దేశ సమగ్రత కోసం రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించారు. ఆ సందర్భంగా కులగణన చేసి తీరుతామని తెలంగాణ ప్రజలకు మాట ఇచ్చారు. గాంధీ కుటుంబం మాట ఇచ్చిందంటే అది శిలా శాసనం

రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. దేశంలో ఏ రాష్ట్రం చేయని పనిని తెలంగాణలో మేం చేసి చూపించాం. పక్కా ప్రణాళిక ప్రకారం శాస్త్రీయంగా కులగణన చేసి చూపించాం. కులగణన ద్వారా బహుజనుల సంఖ్య 56.33 శాతంగా తేల్చాం. విద్య, ఉద్యోగ, ఉపాధితో పాటు రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రెండు వేర్వేరు చట్టాలు చేసి కేంద్రానికి పంపాం.

గత ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన చట్టం బీసీలకు శాపంగా మారింది.అందుకే చట్టాన్ని సవరిస్తూ ఆర్డినెన్స్ ను గవర్నర్ కు పంపితే.. గవర్నర్ రాష్ట్రపతికి పంపారు.ఐదు నెలలు గడిచినా బిల్లులను ఆమోదించకపోవడంతో బహుజనుల కోసం ఢిల్లీలో ధర్నా చేశాం.బహుజనుల కోసం బీజేపీ, బీఆర్ఎస్ ఆ ధర్నాకు ఎందుకు రాలేదు? బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుంది కిషన్ రెడ్డి, మోదీ కాదా?.



మత ప్రాతిపదికన రిజర్వేషన్లు చట్టంలోనే లేదు.ఎందుకు అబద్ధాలతో బహుజనులకు అన్యాయం చేయాలని చూస్తున్నారు?.నాగ్ పూర్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ లో బీసీలలో ముస్లిం రిజర్వేషన్లను తొలగించగలరా?. 56 ఏళ్లుగా ఇవి అమలు జరుగుతున్నాయి. మతం ముసుగులో బహుజనుల రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారు.

రాహుల్ గాంధీపై కోపం ఉంటే ఆయనపై చూపండి.. ఆయన సిద్ధాంతాలపై చూపొద్దు.రాహుల్ గాంధీ సూచనలను అమలు చేయడం మా బాధ్యత. సమస్య వచ్చినపుడు పోరాడేందుకు మీ నైతిక మద్దతు ఉండాలి.విద్య ఒక్కటే బహుజనుల తలరాతలు మారుస్తుంది. మీకు నాణ్యమైన చదువు ఇచ్చి, ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది. మీరంతా ఉన్నత చదువులు చదివి రాజ్యాధికారం సాధించాలి. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమాజం బాగుపడుతుంది.

విగ్రహాలు వర్ధంతులు, జయంతుల కోసం కాదు.. వారి స్ఫూర్తిని రగిలించిందుకే.అందుకే రాష్ట్రానికి గుండెకాయ లాంటి సచివాలయం సమీపంలో పాపన్న విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం.మీ ఆకాంక్షలు నెరవేర్చే బాధ్యత ఈ ప్రభుత్వానిది, రాహుల్ గాంధీది. దొంగ ఓట్లతో, కుట్రలు కుతంత్రాల ద్వారా కాంగ్రెస్ మహారాష్ట్రలో ఎన్నికల కమిషన్ నాలుగు నెలల్లో కోటి ఓట్లు నమోదు చేసింది.

అంబేద్కర్ పుట్టిన గడ్డ మీద రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారు.దొంగ ఓట్లతో మహారాష్ట్రలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. దేశ నలుమూలలా ఓట్ల చోరీ జరుగుతోంది.బీహార్‌లో 65 లక్షల ఓట్లు తొలగించారు. బ్రతికున్న వారిని చనిపోయినట్లుగా చూపారు. ఈ కుట్రను రాహుల్ గాంధీ బయటపెట్టారు. తప్పు చేసినవారిని వదిలేసి తప్పును ప్రశ్నించిన రాహుల్ గాంధీని ఎన్నికల కమిషన్ అఫిడవిట్ అడుగుతోంది.ఇది ఎంతవరకు న్యాయం. ఓటు హక్కును దొంగిలించిన వారిని శిక్షించాలని రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారు. త్వరలో నేను, డిప్యూటీ సీఎం ఆ పాదయాత్రలో పాల్గొని మద్దతు ఇస్తాం. అక్కడే కాదు.. ఇక్కడ కూడా ఓట్ల చోరీ చేసే కుట్ర చేస్తున్నారు. అందరం కలిసికట్టుగా ఓట్ల చోరీకి పాల్పడేవారి భరతం పడదాం’ అని వ్యాఖ్యానించారు.

# రాజకీయ పార్టీల్లో అనిశ్చితి?

-మొదటిపేజీ తరువాయి

రోజుల్లో మారిన సమీకరణాలు వేరు. ఒక్కో ఇష్యూ తెరమీదకు వచ్చి అట్టే మాయమైపోతున్న తీరు పరికిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఎంత త్వరగా మార్పులు సంభవిస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ను ఏవిధంగా ముప్పుతిప్పలు పెడదామని చేసిన ప్రయత్నాలు వారికే చుట్టుకొని, చివరికి వారి సమస్యలు వారే పరిష్కరించుకునేందుకే తలప్రాణం తోకకు వచ్చినట్లయింది. పదేళ్లు పాలించిన ప్రభుత్వం, తమకు ఎదురులేదని, తాము తప్ప ఈ రాజ్యాన్ని పాలించే అర్హత ఎవరికి లేదని, ప్రజలకు వేరే ప్రత్యామ్నాయం లేదని విర్రవీగుతున్న సమయంలో, ఎవరూ ఊహించని ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి. అధికార మత్తులో జోగుతున్న అప్పటి ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో తమ ప్రభుత్వంపై విశ్వాసం రోజు రోజుకు తిరిగిపోతున్నది అనే వాస్తవాన్ని గ్రహించలేకపోయారు. ఒకటి, రెండు రాజకీయ మార్పులు సూచనప్రాయంగా కనిపించినా, వాటిని పట్టించుకోలేదు. పర్యవసానంగా వెళ్ళూనుకొని ఉన్న భారీ వృక్షం ఒక్క గాలివానకు పడిపోయినట్లు పార్టీ కకావికలమైంది. ఆ వృక్షాన్ని నమ్ముకొని గూళ్లు కట్టుకొని జీవిస్తున్న కొన్ని పక్షులు విపత్తును ముందే గ్రహించి వేరే వృక్షాన్ని ఆశ్రయించగా, పసిగట్టలేని కొద్దిమంది మాత్రం అలాగే ఉండిపోయి పడిపోయిన శకలాలు మళ్ళీ జీవం పోసుకుంటాయేమోనని ఆశగా ఎదురుచూస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాన్ని అస్థిర పర్చడానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించకపోగా, వారికే భూమరంగ్ అవుతున్నాయి. పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు, కార్యకర్తలను, నాయకులను కార్యోన్ముఖులను చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. సమస్యల మీద సమస్యలు చుట్టుముట్టడంతో పాటు ఇంటిపేరు పెద్దాయనకు తలనొప్పిగా పరిణమించింది. పార్టీలో పెద్దాయన తరువాత తామే అంటూ ప్రత్యక్షంగా ఇద్దరు, పరోక్షంగా నలుగురు ఆధిపత్యం చెలాయించేందుకు పోటీపడుతుండడంతో పెద్దాయన వారిని ఏవిధంగా సంజాయించాలనే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. అధికారంలో ఉండగా చిన్న సమస్యలుగా వీటిని గోటితో తీసివేసిన పెద్దాయనకు అధికారం కోల్పోయిన మరుక్షణం ఈ సమస్యలే పెనుభూతాలుగా మారాయి.ఇలాంటి పరిస్థితుల్లో ఏవిధంగా మంత్రాంగం చేయాలనే విషయంలో పెద్దాయన ఫాంహౌస్ నుంచి సంధిస్తున్న ఒక్కో అస్త్రం కొద్దిదూరం ప్రయాణించి లక్ష్యాన్ని చేరుకునే లోపే అంతర్ధానం అవడం కనిపిస్తోంది.లిక్కర్ కేసులో జైలుకు వెళ్లివచ్చిన తరువాత వ్యక్తిగతంగా ప్రజల్లోకవిత ప్రాభవం ఈమేరకు ఉందని పెద్దాయన పరీక్షించేందుకు చేసిన ప్రయత్నం పార్టీలో వేరేలా ప్రకంపనలకు దారితీసింది. జాగృతి పేరుతో కవిత దూకుడు పార్టీలో కొత్త సమస్యలను తెచ్చిపెట్టింది. కొన్ని విషయాలపై పార్టీ నాయకులన్నా ముందే స్పందించడం, కార్యక్రమాల నిర్వహణతో కంటిగింపయ్యింది. ఒక దశలో పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్నట్లుగా భావించే ఒకరిద్దరు నాయకులపై చేసిన వ్యాఖ్యలు గందరగోళ పరిస్తితులకు దారితీశాయి. పార్టీ వీడి కొత్త కుంపటి పెట్టే అవకాశాలున్నాయని కూడా ఊహాగానాలు ఊపందుకున్నాయి.బీసీ రిజర్వేషన్లపై ఏకంగా 72 గంటల దీక్ష చేస్తానని ప్రకటించిన కవిత 24 గంటలు కాకముందే అకస్మాత్తుగా దీక్ష విరమించుకోవడం వెనుక పెద్దాయన ఆదేశాలున్నట్లు వార్తలు వచ్చాయి. అన్న చెల్లెళ్ళు రాఖీతో నైనా ఏకం అవుతారని భావించిన ఆ పార్టీ నాయకులు నిరాశకు గురయ్యారు. ప్రతీరోజు ఏదోవిధంగా వార్తల్లో వ్యక్తిగా మైలేజ్ అందుకున్న కవిత ఒక్కసారిగా మౌనం వహించడానికి కారణాలు ఏమై ఉంటాయనే విషయంలో చర్చ ఊపందుకుంది. ఆ తరువాత కొడుకు చదువుల కోసం 15 రోజులు అమెరికా ప్రయాణం పెట్టుకున్న కవిత తిరిగి వచ్చే వరకు పరిస్థితిపై వివిధ రకాలుగా చర్చించుకుంటున్నారు.మంత్రి పదవి కోసం అంగలారుస్తూ నోటికి వచ్చిందలా మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వివాదం ఇంకా కొనసాగుతూనే ఉంది. రోజు, రోజుకు కొత్త రకం గళం విప్పుతున్న కోమటిరెడ్డి ఎపిసోడ్ ఎలా ముగుస్తుందని చర్చ కాంగ్రెసులో అంతర్గతంగా జరుగుతోంది. కానీ ఒక్క అన్న తప్ప ఎవరూ ఈ విషయంలో నోరు మెదపడం లేదు. కోమటిరెడ్డి కి మంత్రి పదవి ఇచ్చి ఊకోబెడతారా.? లేక ఆయనే విసిగిపోయి ఊకుంటారా..? అని కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది.కేసీఆర్ కు అనుంగు అనుచరుడైన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఎటు వెళ్తాడో అనే ఎపిసోడ్ మాత్రం వారం రోజులు షేక్ చేసింది. బిఆర్ఎస్ కు రాజీనామా చేసిన “గువ్వ”ల ఏ గూటికి చేరుతుందో అనే విషయంలో చర్చ ఊపందుకుంది. చివరకు ఊహించినట్లుగానే బీజేపీ లో చేరడంతో ఆ ఎపిసోడ్ కు తెరపడింది.బీజేపీలో అధ్యక్ష ఎన్నికలు పార్టీలో విభేదాలను బహిర్గతం చేశాయి. కట్టర్ హిందుత్వ వాది ఆయన రాజా సింగ్ ఈ పరిణామాలతో పార్టీకి రామ్.. రామ్ చెప్పాల్సివచ్చింది. బయటికి వచ్చిన రాజసింగ్ మళ్లీ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నా ఫలితం లేకపోవడంతో ఆయన అటు కాంగ్రెస్, బీఆర్ఎస్ లో చేరలేక, ఇటు బీజేపీకి దూరమై ఏకాకిగా మిగిలిపోయాడు.అధికార పార్టీ నుంచి ప్రతిపక్షాల వరకు అన్ని పార్టీల్లో బేధాభిప్రాయాలు, అభిప్రాయ బేధాలు పొడసొపుతూనే ఉంటాయి. కొన్ని వాటంతట అవే సద్దుమణుగుతాయి. కొన్ని నాయకత్వ చొరవతో పరిష్కారమవుతాయి. ఏదోవిధంగా వార్తలకు ఎక్కాలని, ప్రతీ రోజు తనపేరు మారుమోగాలని ఒకటి, రెండు మీడియాలో కామెంట్ చేయడం, సోషల్ మీడియాలో వైరల్ కావడం, వాటిపై విశ్లేషణలతో హైలైట్ కావడం, వాటిని ఆధారంగా చేసుకొని ప్రత్యేక ఇంటర్వ్యూలు ప్రసారం చేయించుకొని తమకుతామే పెద్ద నాయకుడిగా ఊహించుకోవడం పరిపాటిగా మారింది. తద్వారా కొన్ని పెయిడ్ మీడియా వ్యవస్థలు సొమ్ము చేసుకునేందుకు ఉపయోగించుకుంటున్నాయి.

# డైరక్ట్ ఫైట్‌కు దిగిన రాజగోపాలరెడ్డి



**నల్గొండ :** మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలో ఫ్రస్ట్రేషన్ పీక్స్ కు చేరుకున్నట్లు కనిపిస్తుంది. తనకు మంత్రి పదవి దక్కకపోవడానికి అసలు కారణం ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని గట్టిగా భావిస్తున్నారు. కాంగ్రెస్ లో చేరిందే ఆయన మంత్రి పదవి కోసం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తనకు ఖచ్చితంగా మంత్రి పదవి దక్కుతుందని గట్టిగా ఆశించారు. అందులోనూ కాంగ్రెస్ హైకమాండ్ తనకు అనుకూలంగా ఉందని ఆయన నమ్మి భారతీయ జనతా పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చి చేరారు. 2018 ఎన్నికల్లో మునుగోడు ఎన్నికల్లో గెలిచినా తర్వాత కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయాలను నిరసిస్తూనే ఆయన పార్టీ పదవికి రాజీనామా చేశారు. బీజేపీలో చేరి తిరిగి ఉప ఎన్నికల్లో పోటీ చేసినా గెలవలేకపోయారు. దీంతో ఆయన 2023 ఎన్నికలకు ముందు బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరిపోయారు. అయితే తొలి విడత మంత్రివర్గం ఏర్పాటు సమయంలోనే తనకు మంత్రి పదవి వస్తుందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశించారు. కానీ మరో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉంచడంతో మలి విడత మంత్రి పదవి వస్తుందని భావించారు. ఢిల్లీకి వెళ్లి తన పరిచయాలను ఉపయోగించి లాబీయింగ్ చేసుకుని మరీ వచ్చారు. తనతో పాటు బీజేపీ నుంచి కాంగ్రెస్ లో చేరిన గడ్డం వివేక్ తో పాటు తనకు కూడా మంత్రి పదవి దక్కుతుందని భావించారు. ఆఫ్ ది రికార్డుగా మాట్లాడుతూ తనకు హోం మంత్రి పదవి అంటే ఇష్టమని కూడా ఆయన వ్యాఖ్యానించారంటే మంత్రి పదవిపై ఎంత మక్కువో ఇలా చెప్పకనే అర్థమవుతుంది. అయితే అదే సమయంలో సీనియర్ నేత జానారెడ్డిపై కూడా ఆయన ఆరోపించారు. తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుపడుతుంది జానారెడ్డి అని ఆయన కుండబద్దలు కొట్టి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే మలి విడతలోనూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కలేదు. కానీ ఆయనతో పాటు బీజేపీ నుంచి కాంగ్రెస్ లో చేరిన గడ్డం వివేక్ కు మంత్రి పదవి వరించింది. ముగ్గురికి మాత్రమే అవకాశం ఇచ్చింది. దీంతో ఆయన ఒకింత ఆగ్రహానికి గురయ్యారు. గత కొంతకాలంగా ఫ్రస్టేషన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు ప్రస్తావించకుండా విమర్శలు చేస్తున్నారు. ట్వీట్లు కూడా పెడుతున్నారు. కానీ తాజాగా రేవంత్ రెడ్డిపై విమర్శలను నేరుగా చేస్తున్నారు. బిల్లుల చెల్లింపులలో వివక్ష చూపుతున్నారంటూ ఆరోపించారు. పదవులు మీకే..పైసలు మీకేనా...అంటూ నిష్టూరమాడారు. పదవులు తీసుకోండి.. కానీ పనులు చేసిన కాంట్రాక్టర్లకు పైసలు ఇవ్వండి..అంటూ మా మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దంటూ వ్యాఖ్యానించారు. ఇంతకుముందు వరకూ రేవంత్ రెడ్డి పేరు ఎత్తకుండా విమర్శలు చేసిన రాజగోపాల్ రెడ్డి ఈ సారి మాత్రం నేరుగా ఆయన పేరు ప్రస్తావించి మరీ విమర్శలు చేయడం అధికార పార్టీలో చర్చనీయాంశమైంది. .. దీన్ని బట్టి చూస్తే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇక నేరుగా వార్ కు సిద్ధమయినట్లే కనిపిస్తుంది. కాంగ్రెస్ హైకమాండ్ తనకు మంత్రి పదవి ఇవ్వకపోవచ్చన్న నిర్ణయానికి ఆయన వచ్చినట్లు కనిపిస్తుంది. అందుకే ఏది ఏమైనా.. హైకమాండ్, పార్టీ నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకున్నప్పటికీ అన్నింటికీ తాను సిద్ధంగానే ఉన్నట్లు ఆయన కనపడుతున్నారు. అందుకే తెగించి మాట్లాడుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ నేతలే చెబుతున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలను పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా ఆ వ్యాఖ్యలను పార్టీ క్రమశిక్షణ కమిటీ పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన మీడియాకు చెప్పారు. అయితే క్రమశిక్షణ కమిటీ తీసుకునే నిర్ణయం కాదన్నది అందరికీ తెలుసు. ఇది పార్టీ హైకమాండ్ తీసుకోవాల్సిన నిర్ణయం. అది తేలాలంటే మరోమూడేళ్లు గడిచిపోవాల్సిందే తప్ప ఎటువంటి చర్యలుండవన్న ధీమా కోమటిరెడ్డి అనుచరుల్లో కనపడుతుంది. తర్వాత రాజెవరో? ఏమో? అన్న రీతిలో ఉంది.

## చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ తొలగించండి..

-మొదటిపేజీ తరువాయి

కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పించే ఈ రంగం.. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులకు జీవనాధారమైందని పేర్కొన్నారు. “అందం, నాణ్యత, సృజనాత్మకతకు అద్దం పట్టే పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, నారాయణపేట చీరలు, సిద్ధిపేట గొల్లభామ చీరలు, వరంగల్ దర్రీస్, కరీంనగర్ డబుల్ క్లాత్ చెద్దర్లు, ఇతర చేనేత వస్త్రాలు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందాయి. వీటిలో ఆరు రకాల ఉత్పత్తులు జియోగ్రాఫికల్ ఇండికేషన్ కింద నమోదయ్యాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 23,046 మంది చేనేత కార్మికులు, 34,569 మంది అనుబంధ కార్మికులు ఈ రంగంలో పని చేస్తూ ఉపాధి పొందుతున్నారు. ముడి సరకుల ధరలు పెరగడం, పవర్‌లూమ్, మిల్ రంగాలు తక్కువ ఉత్పత్తి వ్యయంతో వస్త్రాలు తయారు చేయడంతో మార్కెట్లో చేనేత వస్త్రాలు తయారు చేసే నేత కార్మికులకు గిరాకీ లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు 5 శాతం జీఎస్టీ విధించడం వల్ల చేనేత ఉత్పత్తుల ధరలు పెరిగి వినియోగం తగ్గిపోతుంది. కార్మికుల జీవనాధారం సంక్షోభంలో పడుతోంది. జీఎస్టీ వల్ల నష్టపోతున్న నేతన్నలు తమ సంప్రదాయ వృత్తిని వదిలి వలస వెళ్లాల్సిన పరిస్థితి వస్తోంది. సాధారణంగా ఖాదీ రంగం, చేనేత రంగం రెండూ సహజ సిద్ధమైన గ్రామీణ పరిశ్రమలుగా ఒకే విధంగా ఉన్నప్పటికీ.. ఖాదీ ఉత్పత్తులపై జీఎస్టీ మినహాయింపు ఉండగా, చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ కొనసాగించడం అన్యాయం. రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలు, ఉత్పత్తిదారుల సంఘాలు, కార్మికులు ఈ పన్నును వ్యతిరేకిస్తూ నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో చేనేత కార్మికుల ప్రయోజనాలు కాపాడటంతోపాటు నిరంతరం ఉపాధి కల్పించేందుకు భారతీయ చేనేత కళా వారసత్వం భావితరాలకు అందించడానికి చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ మినహాయించే విధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి”అని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.

## రేవంత్ చేతకానితనం వల్లే పరిశ్రమలు పారిపోతున్నాయి

-మొదటిపేజీ తరువాయి

రేవంత్ చేతకానితనం వల్ల బూడిదలో పోసిన పన్నీరుగా మారిందన్నారు. ఢిల్లీకి ఏటీఎంలా రాష్ట్రాన్ని వాడుకోవడమే కాంగ్రెస్ ఏకైక అజెండా అని కేటీఆర్ మండిపడ్డారు.

**ఇదొక “చెత్త” సర్కారు!**

రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్తకుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయని ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు కేటీఆర్ “ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానాలు రోగులతో కిటకిటలాడుతున్నాయి. బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం “ఆర్ఆర్ ట్యాక్స్” వసూళ్లలో బిజీగా ఉన్నారు! ’ అని విమర్శించారు.

## మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా



**హైదరాబాద్:** రామంతాపూర్‌లోని గోకులేనగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి విద్యుత్ తీగలు తగిలి ఆరుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. మృతుల కుటుంబాలను సోమవారం మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. 5 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. గాయపడ్డ వారికి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఆదివారం రాత్రి ఊరేగింపు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేసిన యువకులు.. రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథాన్ని లాగుతున్న తొమ్మిది మందికి షాక్ కొట్టడంతో వారంతా ఒక్కసారిగా విసిరేసినట్లు దూరంగా పడిపోయారు. ఈ క్రమంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరొకరు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు.

## అభివృద్ధిని ప్రచారం చేసే బాధ్యత సోషల్ మీడియా వారియర్లదే



-మొదటిపేజీ తరువాయి

సోషల్ మీడియా వారియర్లు కృషి చేయాలన్నారు. నిబద్ధతగా పనిచేసే సోషల్ మీడియా వారియర్లకు సంపూర్ణ గౌరవం, గుర్తింపుతోపాటు తగిన సాయం కూడా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా శ్రీధర్ రామస్వామి బాధ్యత వహిస్తారని మంత్రి చెప్పారు. తటస్థ ఓటర్లు సహాయక సంఘాలు, వాట్సాప్ గ్రూపులు, చానళ్లు సృష్టించి వారికి మన పోస్టులు చేరేవిధంగా చూడాలని సూచించారు. అదేవిధంగా తప్పుడు ప్రచారాలను ఖండించాలని, వాస్తవ పోస్టులను పొందుపరచాలని తెలిపారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలకు 600 పోలింగ్ బూతులకు సోషల్ మీడియా వారియర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. సెప్టెంబర్ 15న తిరిగి సమావేశం నిర్వహిస్తామని, బాధ్యతగా పనిచేసే వారియర్లకు గుర్తింపు కార్డులు, ప్రశంసా పత్రాలు అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు సోషల్ మీడియా వారియర్లు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# విచక్షణ మరిచిన ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు తన మాట వినని దేశాలపై తోచిన మోతాదులో సుంకాలు వేయటం నిత్యకృత్యమైంది. ఈ క్రమంలో న్యాయం, ధర్మం, విచక్షణ, హేతుబద్ధత వగైరాలు లేవు. రెండోసారి దేశాధ్యక్షుడైనా తమ దేశం ఎవరెవరితో ఏ స్థాయి వాణిజ్యం నెరపుతున్నదో తెలియని ట్రంప్... వేరే దేశాలు ఎవరితో ఎలాంటి సంబంధాలు నెలకొల్పుకోవాలో, వద్దో నిర్ణయించటానికి తగుదునమ్మా అంటూ తయారయ్యారు. ఈనెల 1 నుంచి మన దేశంపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు లోగడ ప్రకటించిన ట్రంప్, వారం తిరగకుండానే మరో 25 శాతం మేర సుంకాలుంటాయని తాజాగా నిర్ణయించారు. ఇవిగాక పరోక్ష సుంకాలు మొదలవు తాయట. ఇవన్నీ 250 శాతం దాటినా దాటొచ్చని లోగడే ఆయన సెలవిచ్చారు. తన మాట నెగ్గటానికి కనిపించిందల్లా విసిరికొట్టే అల్లరిపిల్లల మొండిధోరణికీ, ట్రంప్ చేష్టలకూ తేడా ఉందా? తనకు రష్యా నచ్చలేదు గనుక ఆ దేశం నుంచి ముడి చమురు కొనరాదని ఆయన శాసిస్తున్నారు. ఉక్రెయిన్‌తో జగడం ఆపేయాలని పదే పదే కోరుతున్నా వినని రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై అక్కసుతో ఇవన్నీ చేస్తున్నట్టు అందరికీ కనబడుతోంది. కానీ అసలు కారణాలు వేరు. నిజానికి రష్యా చమురు కొని ప్రపంచమార్కెట్లు స్థిరంగా ఉండేలా చూడమని గతంలో చెప్పింది అమెరికాయే! ప్రేమాభిమానాలను అపాత్రదానం చేయకూడదు. ట్రంప్ వ్యవహారశైలి చూచాయగా తెలుస్తున్నా, తొలి దఫాలో ప్రధాని నరేంద్ర మోదీ ఆయన పట్ల సానుకూలంగా ఉన్నారు. దేశాల మధ్య సుహృద్భావ సంబంధాలకు సానుకూలత అవసరమే. కానీ దానికి కూడా అవధులుంటాయి. 2019 సెప్టెంబర్‌లో అమెరికాలోని టెక్సాస్‌లో 'హౌడీ మోదీ' కార్యక్రమమైనా,ఆ మరుసటేడాది ట్రంప్ భారత్ సందర్శించినప్పుడు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన 'నమస్తే ట్రంప్' అయినా దౌత్య పరిమితులు దాటాయన్న విమర్శలు వచ్చాయి. ప్రభుత్వం సంగతి సరే... పౌరులు కూడా ఆ మాదిరే ఉన్నారు. అమెరికాలోని కొందరు ఎన్నారైలు ఆయన దేశాధ్యక్షుడు కావాలని యజ్ఞయాగాదులు చేశారు. అంతేకాదు... ప్యూ రీసెర్చ్ సంస్థ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడయ్యాక ప్రపంచ వ్యవహారాల్లో ట్రంప్ వ్యవహారశైలిపై 24 దేశాల్లో 28,333 మందిని సర్వే చేస్తే సగం మంది భారతీయులు ఆయనపై విశ్వాసం వ్యక్తపరిచారట. ఆ సంగతి అప్పట్లో ఆ సంస్థ ప్రకటించింది. టర్కీ, జర్మనీ, మెక్సికో లాంటి దేశాల్లో మాత్రం అత్యధికులు (80 శాతం పైగా) ట్రంప్‌పై నమ్మకం లేదని తెలిపారు. ఈ ఫలితాల్లో మనం హంగేరి, ఇజ్రాయెల్, నైజీరియా, కెన్యాల సరసన చేరాం. అయితే ట్రంప్ వికృత విన్యాసాలు గమనించాక మోదీ ఆయన విషయంలో దృఢవైఖరి ప్రదర్శిస్తున్నారు. అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గి అన్నదాతల, మత్స్యకారుల ప్రయోజనాలను విస్మరించే ప్రశ్నే లేదని గురువారం ఆయన మరోసారి కుండబద్దలు కొట్టారు. ఇందుకు వ్యక్తిగతంగా మూల్యం చెల్లించాల్సి వచ్చినా సిద్ధమేనన్నారు. మోదీ, ట్రంప్‌ల మైత్రి గురించి ఉన్న అభిప్రాయంతో సుంకాల ఒప్పందంలో అమెరికాదే పైచేయి అవుతుందనుకున్న మన విపక్షాలకు ఇది నిరాశ కలిగించే పరిణామమే. దేశంలో 70 కోట్లమంది ప్రజానీకం ఆధారపడి బతికే రంగాలను విదేశాలకు గంపగుత్తగా అప్పగించే దుస్సాహసం ఎవరైనా చేయగలుగుతారా? పైగా అవి జన్యుమార్పిడి చేసినవి. ఆ చెత్త మన మార్కెట్లను ముంచెత్తితే కలిగే దుష్పరిణామాల గురించి చాన్నాళ్లుగా పర్యావరణవాదులు చెబుతూ వచ్చారు. తమ సాగు, పాడి ఉత్పత్తులపై అసలు సుంకాలే విధించరాదన్నది ట్రంప్ ఆంతర్యం. ఆశపడటం సహజం... కానీ అది దురాశగా మార రాదని ఆయన గారికి చెప్పేదెవరు? 'జీరో' సుంకాల సంగతి బహిరంగంగా చెబితే నలుగురూ నోళ్లు నొక్కుకుంటారని ట్రంప్ భయపడి రష్యా%-%ఉక్రెయిన్ యుద్ధాన్ని సాకుగా చూపుతూ, రష్యా నుంచి ముడిచమురు కొనుగోళ్లు ఆపాలన్న రాగం అందుకున్నారు. ఏ సరుకు ధరైనా మార్కెట్ శక్తులు నిర్ణయించే వర్తమానంలో రష్యా నుంచి చవగ్గా కొనరాదని, దాన్ని హెచ్చు ధరకు అమ్మ రాదని ఆంక్షలు విధించాలని చూడటం ట్రంప్ తెలివితక్కువతనం. అమెరికా ఇన్నాళ్లూ ప్రవచించిన ప్రపంచీకరణకు వ్యతిరేకం. పైగా చైనాతో పోలిస్తే మన ముడిచమురు కొనుగోళ్లు తక్కువ. అయినా ఆ దేశంపై ట్రంప్ సానుకూలంగా ఉన్నారు. ట్రంప్ పాత, కొత్త సుంకాలు అమలైతే భారత్ జీడీపీపై 0.6 శాతం ప్రభావం పడుతుందని ప్రముఖ మదుపు సంస్థ గోల్డ్‌మాన్ శాక్స్ ప్రకటించింది. ఇదిగాక వాణిజ్య అనిశ్చితి వల్ల పరోక్ష ప్రభావం ఉండొచ్చని ఆ సంస్థ చెబుతోంది. మొత్తానికి ట్రంప్ ఇదే మంకుపట్టుతో ఉంటే మనకు ఏదోమేర సమస్యలుండక తప్పదు. ఈ వైరం మనం కోరుకున్నది కాదు. అయినా వచ్చి పడింది. కనుక కలిసికట్టుగా ఉండి ఎదుర్కొనటమే ఏకైక మార్గం.

# విప్లవం.. చాలించాలి



ఇనుకొండ తిరుమలి రాసిన 'అరణ్యవాసంలోనే విప్లవ ప్రభాతం' వ్యాసం 'ఆంధ్రజ్యోతి'లో 25.7.25న ప్రచురితమైంది. నక్సలైట్లు తమ ఉద్యమాన్ని విరమించి రాజ్యానికి లొంగిపోవాలని తిరుమలి సలహా ఇచ్చారు. ఇది చాలా మంచి విషయం. గిరిజన ప్రాంతాల్లోని ఖనిజ సంపదను కార్పొరేట్ల చేతుల్లో పడనీయకుండా అడ్డుపడుతున్నామని మావోయిస్టులు పైకి చెబుతున్నారు గానీ వాళ్ల అసలు లక్ష్యం మార్క్స్ ప్రవచించిన వర్గపోరాటం, వర్గ శత్రు నిర్మూలన, సాయుధ విప్లవంతో ప్రభుత్వాధికారాన్ని చేపట్టడం. డ్రగ్ టెస్టింగ్‌లో విఫలమై, 'రోగంకన్నా హానికరమైన మందు'గా లోకం ముందు రుజువైన వికృత సిద్ధాంతమే మార్క్సిజం. 'మార్క్స్ సిద్ధాంతం ఆచరణలో పెట్టబడిన ప్రతిచోట పెద్దమ్మ (దరిద్ర దేవత) నాట్యమాడును దద్దమ్మా' అని తురగా రామకవి చెప్పినట్లు.. ఇనుప గజ్జెలతల్లి తాండవించడంతో రష్యా, చైనా, తూర్పు యూరప్ సమాజాలు నెత్తీ నోరు కొట్టుకుని కమ్యూనిస్టు వ్యవస్థను వదిలించుకున్న చరిత్ర మనకు తెలిసిందే. మార్క్సిజం ఒక కుహనా రాజకీయ తార్కిక సిద్ధాంతం. భారతదేశంలో మళ్లీ ఆ విఫల ప్రయోగాన్ని చెయ్యడానికి, ఆ విషప్రాయమైన ఔషధాన్ని భారత ప్రజల గొంతుల్లో బలవంతంగా పొయ్యడానికి కంకణబద్ధులై పని చేస్తున్నారు మన మావోయిస్టు అడవి వీరులు, అర్బన్ నక్సలైటు మేధావులు. అసలు ఎవరో ఆయుధాలు సమకూర్చుకుని, విప్లవ సైన్యాన్ని చేర్చుకుని తాను చెప్పిన విప్లవాన్ని సాధించడానికి మన్ను, మిన్ను ఏకం చెయ్యాలని మార్క్స్ చెప్పలేదు. గతితార్కిక పరిణామాల ద్వారా చరిత్ర క్రమంలో ఎవ్వరూ ఆపలేని విధంగా శ్రామిక విప్లవం దానంతటదే వచ్చేస్తుందని తన మేనిఫెస్టోలో చెప్పారు. ఆయన చెప్పిన విధంగా ప్రపంచంలో ఏ ఒక్కచోట కమ్యూనిస్టు విప్లవం రాలేదు, కార్మికవర్గ నియంతృత్వం ఏర్పడలేదు. మన నక్సలైట్లు, లేక మావోయిస్టులు ఇంత పోరాటం ఆ విప్లవం కోసం చేస్తున్నారంటేనే.. మార్క్స్ చెప్పినట్లు చరిత్ర నడవడం లేదని, ఆయన సిద్ధాంతం, భవిష్యవాణి వట్టి కల్లలని రుజువైపోయింది కదా?! అయినా ఇప్పటికీ కొందరు ఆ మార్క్స్ వాదాన్ని అంటి పెట్టుకుని అడవుల్లోనూ, నగరాల్లోనూ కొనసాగుతున్నారంటే అందుకు కారణం వాళ్లకు అధ్యయనం, చరిత్ర విశ్లేషణ లేకపోవడం. వాళ్లు మరో ప్రపంచపు అనుభవాల నుంచి ముఖం తిప్పుకోవడం, మార్క్సిజం చేత కట్టించుకున్న పుస్తెను తెంపుకోలేకపోవడం. అంతేకాదు వామపక్ష తీవ్రవాద బృందాలు వేర్పాటువాదులతో, మతతత్వపు ఉగ్రవాదులతో చేతులు కలపడం దేశ ప్రజల దృష్టిలో స్పష్టంగానే పడుతోంది. ఇది వాళ్ల నైరాశ్యానికి, వాళ్ల సిద్ధాంతంపై వాళ్లకే విశ్వాసం జారిపోయి వేరే దేన్నో పట్టుకుని వేళ్లాడుతున్న పరిస్థితికి నిదర్శనం. ఈ నిజాయితీరాహిత్యం ఇంతటితో ఆగిపోవడం అన్ని విధాలా ఉత్తమం. అంతేకాదు. పత్రికల్లో వామపక్ష ప్రముఖుల ప్రస్తావనలు, చరిత్రలు ప్రచురించేటప్పుడు వాళ్లను విప్లవ వీరులంటూ కీర్తించే పద్ధతి మానెయ్యాలి. కవులు, రచయితలు ఆ విఫల విప్లవం పైన ఆకర్షణ, ఆరాధన కలిగించే పడికట్టు రచనలు చేయడానికి స్వస్తి పలకాలి. కమ్యూనిజం వచ్చిన కొత్తలో అది పేదలకు ఏదో మేలు చేస్తుందన్న విశ్వాసంతో, కొందరు సదుద్దేశంతోనే ఆ దారిలో నడిచారు. తమ మాట వినే వాళ్లను నడిపించారు. కానీ ఇప్పుడు ఆ విశ్వాసం పొరపాటు అని చరిత్ర చెబుతోంది. సమాజంలో అసమానతలు, అన్యాయాలు, పేదరికం ఉండవచ్చు. కానీ మార్క్స్ ప్రతిపాదించిన సిద్ధాంతం మాత్రం అందుకు పరిష్కారం కాదు. ఆయన చూపిన దారి అధోగతికే రహదారి. పెట్టుబడిదార్లను ద్వేషించినంతగా మార్క్స్ ఇంకెవరినీ ద్వేషించలేదేమో. కానీ ఇప్పుడు ఎక్కడ చూసినా 'పెట్టుబడులను తీసుకువచ్చి, సంపదను సృష్టించి అభివృద్ధి సాధించాలి' అనే విధానమే ప్రపంచాన్ని నడిపిస్తోంది. మరైతే ఇక ఏ విప్లవం వర్ధిల్లాలి? పెట్టుబడిదార్లు, కార్మికులు కూడా సమాజ ప్రగతికి అవసరమే. ఒకరి వల్ల మరొకరికి అన్యాయం జరగకుండా ప్రభుత్వం, సమాజ వ్యవస్థ జాగ్రత్త వహించాలి తప్ప, ఏదో ఒక వర్గాన్ని నిర్మూలించేయడం ఆర్థిక వివేకం కాదు.

# పార్టీపర రిజర్వేషన్లు మోసపూరిత ఆలోచన



అధికారమనే పులి మీద స్వారీ చేయాలని కలగనేవాడు ముందుగా ప్రమాద సమయంలో ప్రాణాపాయం లేకుండా దాన్నుంచి దిగడం నేర్చుకోవాలి. అట్లా దిగడం నేర్చుకోనట్లయితే అంతిమంగా పులికి ఆహారం కావాల్సి వస్తది. ఇప్పుడు 42శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పరిస్థితి అలాగే ఉన్నది. రాహుల్ గాంధీకి ఉన్నంత చిత్తశుద్ధి తెలంగాణ పాలకులకు లేకపోవడం తోనే 42శాతం రిజర్వేషన్లు అమలు కావడం లేదనేది బహుజన బుద్ధిజీవుల వాదన. 2023 ఎన్నికల సమయంలో రాహుల్‌గాంధీ జడ్చర్ల సభలో ప్రసంగిస్తూ మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కులగణన చేపాడుతామని హామీ ఇచ్చాడు. ఈ హామీ మేరకు రేవంత్‌రెడ్డి సర్కారు ఫిబ్రవరి 4, 2024 నాడు కేబినెట్‌లో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అలాగే అసెంబ్లీలో ఫిబ్రవరి 16న తీర్మానం చేసింద్రు. ఎనిమిది నెలలు ఆలస్యంగానే అయినా అక్టోబర్ 10 (2024) నాడు కులగణన కోసం ఉత్తర్వులు జారీచేసింద్రు. ఈ మేరకు సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, కుల గణన నవంబర్ 6 %-% డిసెంబర్ 25, 2024 మధ్య కాలంలో జరిగింది. తర్వాత ఫిబ్రవరి 2025లో మిగిలిపోయిన వారి కోసం రెండో విడత కులగణన కూడా జరిగింది. ఈ సర్వే ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం మార్చి 17, 2025 నాడు రెండు వేర్వేరు బిల్లులు అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఇందులో విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేది ఒక బిల్లు కాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆమోదించినది రెండో బిల్లు. ఇప్పుడు ప్రభుత్వం విద్యా, ఉద్యోగాల బిల్లుని అసలు పట్టించుకోవడం లేదు. స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుపైనే శ్రద్ధ చూపిస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికలకు నిర్ణీత కాల వ్యవధిలో ఎన్నికలు జరపనట్లయితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోతుండడంతో ఈ హడావిడి నడుస్తున్నది. అట్లాగే సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు కూడా ఆదేశించింది. ఈ రెండు బిల్లులకు అసెంబ్లీలో అన్ని పక్షాలు మద్దతు ప్రకటించాయి. ఏకగ్రీవంగా ఆమోదాన్ని తెలిపాయి. అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ బిల్లులు ఆమోదించుకునేందుకు అఖిలపక్షాన్ని కేంద్రం దగ్గరికి తీసుకువెళతానని హామీ కూడా ఇచ్చాడు. అయితే రాజకీయ ఎత్తుగడలో భాగంగా అఖిలపక్షంగా వెళ్ళి ప్రధానిని కలిసి విన్నవించుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ ఆ దారిన కాకుండా కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో ధర్నాకు పిలుపునిచ్చింది. నిజానికి అసెంబ్లీలో మద్దతు ఇచ్చినప్పుడు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయని భారతీయ జనతాపార్టీ ఇప్పుడు ముస్లింలను బీసీల నుంచి తొలగించాలి అనే డిమాండ్‌ని ముందుకు తెస్తున్నది. అఖిలపక్షాన్ని కేంద్రం వద్దకు తీసుకపోయి అందుకు కలిసి రాని పార్టీలను ప్రజల ముందట దోషిగా నిలబెట్టేందుకు అవకాశమున్నప్పటికీ ఆ మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ ఎంచుకోలేదు. 42శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉన్న సమయంలో గవర్నర్ ఆర్డినెన్స్ అదే విషయమై జారీ చేయడానికి వీలుండదని న్యాయనిపుణులు తేల్చి చెప్పినా రేవంత్ ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఈ విషయంలో అడ్వకేట్ జనరల్ సలహా కూడా తీసుకున్నామని ప్రకటించారు. మరి ఇంత పకడ్బందీగా తయారు చేసిన 285%-%ఎ పంచాయతీరాజ్ బిల్లు సవరణ ఆర్డినెన్స్ ఇప్పటికీ జారీ కాలేదు. గవర్నర్ ఈ బిల్లుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదం తెలుపడు అని కచ్చితంగా తెలిసినప్పటికీ రాజకీయ క్రీడలో భాగంగా సవరణ బిల్లుని గవర్నర్‌కు పంపించారు. ఈ బిల్లు ఇట్లా ఉండగానే ఢిల్లీలో ధర్నాకు పిలుపునిచ్చారు. ప్రధానిని కలిసి షెడ్యూల్%-%9లో రిజర్వేషన్లు చేర్చాలని ఒత్తిడి పెంచాల్సింది. కానీ కాంగ్రెస్ నాయకులు రాష్ట్రపతి అప్పాయింట్‌మెంట్ ఇవ్వకుండా బీజేపీ నేతలు అడ్డుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఇవన్నీ బీసీ బిల్లు అమలు పట్ల కాంగ్రెస్ చిత్తశుద్ధిని శంకించేలా చేస్తున్నాయి. ఇప్పుడు రాహుల్‌గాంధీ ప్రధాని అయితేగానీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావు అని రేవంత్‌రెడ్డి తేల్చి చెప్పిండు. నిజానికి ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లయితే ముందు నుంచే షెడ్యూల్%-%9లో తెలంగాణ బీసీ రిజర్వేషన్ల అంశాన్ని చేర్చాలని పోరాటం చేసేది. అట్లా గాకుండా బీసీల ప్రయోజనాలు తాము మాత్రమే రక్షించగలం అనే ఒక నాటకీయతను ముందుకు తెచ్చింద్రు. జయలలిత ముఖ్యమంత్రిగా ఉండి అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావుపై ఒత్తిడి తీసుకువచ్చి షెడ్యూల్%-%9లో చేర్పించి తమిళనాడులో 69శాతం రిజర్వేషన్లను సాధించుకున్నారు. ఆ మార్గాన్ని సరిగ్గా వినియోగించుకొని అందుకు అడ్డుపడినట్లయితే బీజేపీని దోషిగా నిలబెట్టడానికి అవకాశమున్నప్పటికీ ఆ దిశలో రేవంత్ సర్కార్ చర్యలు శూన్యం. అఖిలపక్షంతో పాటు ఢిల్లీని తెలంగాణ ప్రజలతో దిగ్బంధనం చేయడానికి అవకాశమున్నప్పటికీ కాంగ్రెస్ సర్కారు ఆ దిశలో ఆలోచించలేదు. బీసీల పట్ల వారికి చిత్తశుద్ధి లేదని ఈ చర్యలు నిరూపిస్తున్నాయి. ఇప్పుడు 42శాతం పార్టీపరంగా బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ కొత్త రాగమెత్తుకున్నది. ఈ విషయమై రేవంత్‌రెడ్డి ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో చెప్పిండు కూడా! కాంగ్రెస్ పార్టీది మొదటి నుంచి మోసపూరిత ఆలోచన విధానమే! 2023 సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఇద్దరు బీసీలకు అసెంబ్లీ టికెట్లు జైపూర్ తీర్మానం మేరకు కేటాయిస్తామని నమ్మబలికారు. తీరా నామినేషన్ దాఖలు చేసే తుదిగడువు దగ్గర పడుతున్న కొద్దీ తాత్సారం చేసి 34 సీట్లకు బదులు 19 సీట్లు కేటాయించారు. అందులో నాలుగు సీట్లు ఓల్డ్ సిటీలో ఇచ్చారు. అంటే ఇవన్నీ ఓడిపోయే సీట్లే అని తెలిసే వారికి కేటాయించారు. 42శాతం పార్టీపరంగా ఇచ్చినప్పటికీ అగ్రకులాల నాయకులు పార్టీలకు అతీతంగా బదులుకొని ఓడిపోయే సీట్లల్లో బీసీలను నిలబెట్టి, గెలిచే సీట్లను రెడ్లు, వెలమలకు కేటాయించే అవకాశమున్నది. చట్టపరంగా రిజర్వేషన్లు ఉన్నప్పుడు మాత్రమే బీసీలకు వాటా దక్కుతుంది. లేనట్లయితే అన్ని పార్టీలు కలిసి ఓడిపోయే సీట్లల్లో బీసీలకు టికెట్లిచ్చి, తర్వాత బీసీలకు టికెట్లిస్తే ఓడిపోతారు కాబట్టి వారికి టికెట్లివ్వకూడదు అనే నరేషన్‌ని ప్రచారంలో పెడుతారు. ఇప్పటికైనా 42శాతం రిజర్వేషన్లు సాధించే వరకు స్థానిక ఎన్నికలు వాయిదా వేయాలి. హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీలు చేయాలి. తాము పకడ్బందీగా చేశామని చెప్పుకుంటున్న కులగణన వివరాలను కోర్టు ముందుంచి 50 శాతం సీలింగ్ ఎత్తివేతకు న్యాయ పోరాటం చేయాలి. లేదంటే తెలంగాణ బీసీలందరినీ ఢిల్లీకి తరలించి రైతుల మాదిరిగా దేశ రాజధానిని దిగ్బంధం చేసే ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టాలి. అప్పుడు మాత్రమే కాంగ్రెస్‌పార్టీకి ప్రజల్లో విశ్వసనీయత ఏర్పడుతుంది.

సూర్య
మంగళవారం 19 ఆగస్టు 2025

# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీల డ్యూయల్ డిగ్రీ కౌన్సిలింగ్ ప్రారంభం..





**రాజేంద్రనగర్,ఆగస్టు18(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం,ఆస్ట్రేలియాకు చెందిన వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీలు సంయుక్తంగా అందిస్తున్న బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ కోర్స్ కి సంబంధించిన కౌన్సిలింగ్ సోమవారం ప్రారంభమైంది. రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయానికి చెందిన సహజ వనరులు, పర్యావరణ కేంద్రం (సి- నారే) ఆడిటోరియంలో ఉదయం పది గంటలకు ఈ కౌన్సిలింగ్ ప్రారంభమైంది.అక్షయ ప్రియ అనే అభ్యర్థికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్. విద్యాసాగర్ మొదటి సీటు కేటాయింపు పత్రాన్ని అందజేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య చాలా దూరదృష్టితో ఆలోచించి ఈ ఏడాది నుంచి ఈ కోర్సుని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని వచ్చారని రిజిస్ట్రార్ తెలిపారు.విదేశీ విద్యని అందిపుచ్చుకునే ఈ మహత్తర అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జి.ఇ.సి. హెచ్.విద్యాసాగర్ పిలుపునిచ్చారు.ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ కె.ఝాన్సీరాణి,డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ కె.బి ఈశ్వరి,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎం. మల్లారెడ్డి విశ్వవిద్యాలయం మానవ వనరుల అభివృద్ధి కేంద్రం సంచాలకులు డాక్టర్ కె.సురేష్, పరీక్షల నియంత్రణ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## పడాల అనంత కృష్ణ సొంత ఖర్చుతో ఆలయ భద్రతకు సీసీ కెమెరాల ఏర్పాటు భినందనీయం..



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు 18 (సూర్యరేఖ)** కార్వాన్ లోని మహిమాన్విత ప్రాచీన ఆలయం శ్రీవిట్టల్ నాథ్ మహదేవ్,సంతోషి మాత,నల్ల పోచమ్మ ఆలయ కమిటీ వినతి మేరకు దేవాలయాల సమూహం,బాహ్య ప్రాంగణం పరిసరాల భద్రతకై పడాల అనంత కృష్ణ సుమారు రూ.25 వేల సొంత ఖర్చుతో ఆలయ భద్రతకు ఇంటర్నెట్ ప్రోటోకాల్ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కుల్సుంపురా పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీల్ ఎస్.ఐ నర్సిములు,బస్తీ ప్రముఖులు కేశవ్ రావు,నాగేందర్,నల్ల నర్సింగ్ రఘు,ప్రశాంత్ లతో కలిసి ప్రారంభించడం జరిగింది.ఇన్స్పెక్టర్ సునీల్ ఈ సందర్భంగా పడాల అనంత కృష్ణను అభినందిస్తూ,వారి తండ్రి పడాల దత్తాత్రేయను ఘనంగా సన్మానించారు.

## ఎరుకల బస్తీ,శ్రీరామ్ నగర్ కాలనీలలో త్వరలో రోడ్లు,డ్రైనేజీ పనులు చేపడతాం..

కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్



**ఉప్పల్,ఆగస్టు18 (సూర్యరేఖ)** నాచారం డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్,ఎరుకల బస్తీలలో కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ సోమవారం అధికారులతో పాదయాత్ర చేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ప్రధానంగా భూగర్భ డ్రైనేజీ సమస్యలు,రోడ్ల విషయమై పర్యటించడం జరిగింది.ఇప్పటికే జరిగిన కొంతమేర రోడ్లు డ్రైనేజీలు కాకుండా ఇంకా కావాల్సిన డ్రైనేజీ, సిమెంటు రోడ్లను గుర్తించడం జరిగింది.తక్షణమే ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు కార్పొరేటర్ సూచించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. డివిజన్లోని అన్ని కాలనీలలో దాదాపుగా అన్ని పనులు చేసుకుంటూ వచ్చామని,ఇప్పుడు శ్రీరామ్ నగర్,ఎరుకల బస్తీలలో త్వరలోనే రోడ్లు డ్రైనేజీలు నిర్మిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్ ఏ.ఈ. వినీత్,విజయ్ కుమార్, శివ,బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు,ఎరుకల బస్తీ, శ్రీరామ్ నగర్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హిందూ మతానికి అనుకూలంగా ఉంటున్నారనే కారణంతో మార్వాడి గోబ్యాక్ నినాదం

సామాజిక ఉద్యమకారుడు గుడికందుల రమేశ్



**మందమర్రి,ఆగస్టు18 (సూర్యరేఖ)** మార్వాడీలు హిందూ మతానికి అనుకూలంగా ఉంటున్నారనే కారణంతో మార్వాడి గోబ్యాక్, గుజరాతీ గోబ్యాక్ ప్రచార నినాదం తెరమీదకు తెస్తున్నారని సామాజిక ఉద్యమకారుడు గుడికందుల రమేశ్ సోమవారం ఒక ప్రకటనలో అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. హిందూ సమాజాన్ని చీల్చేకుట్రలో బాగంగా ఒక పద్ధతి ప్రకారం కొందరు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు.దేశ పౌరులందరికీ ఏ ప్రాతంలోనైన వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు.గోబ్యాక్ నినాదం వెనుక ఎదో కుట్ర దాగి ఉందని,కాబట్టి ప్రజలు యువకులు విద్యార్థులు ఈ కుట్రలో భాగస్వాములై నష్టపోవద్దని సూచించారు. తెలుగాణ ప్రాంతం గంగా జమున తెహజీబ్,కు ప్రతీక అన్నారు. ఇక్కడ కులం,మతం,ప్రాంతం అనే వైరుధ్యాలు వైషమ్యాలు లేవన్నారు.ప్రతి ఒక్కరిని అక్కున చేర్చుకొని ఆదరించిన గొప్ప సంస్కృతి, చరిత్ర కలిగిన నేల తెలంగాణ అని అన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**నిజాంపేట,ఆగస్టు18(సూర్యరేఖ)** మండల కేంద్రంలో సోమవారం స్థానిక రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద గౌడ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ చత్రపతి అని పిలువబడే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గౌడ కులంలో పుట్టడం గర్వ కారణం అని,మొగులు సామ్రాజ్యాన్ని ఎదిరించిన ధీరుడు యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ని ప్రభుత్వం పట్టించుకునే పాపను పోలేదన్నారు.ఆ మహనీయుని చరిత్రను పాఠ్యపుస్తకంలో చేర్చాలన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పైన ఏర్పాటుకు కృషి చేస్తున్నారని వచ్చే జయంతి వరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ కుల సభ్యులు బజార్ సిద్దాగౌడ్, వెల్దుర్తి బాల్ రాజాగౌడ్,బజార్ వెంకటగౌడ్,చంద్ర గౌడ్,బజారు చిన్న తిరుమల గౌడ్,వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,బజారు రంజిత్ గౌడ్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ అంజాగౌడ్ పర్శరాములు గౌడ్,వినయ్ గౌడ్, బొప్పాపూర్ రాజుగౌడ్ సత్య గౌడ్,చంద్రకాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 15 ఫిర్యాదులు..



**నారాయణపేట,ఆగస్టు18 (సూర్యరేఖ)** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి15 దరఖాస్తులు ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్ అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్.శ్రీను,ను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండ ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఫిర్యాదులపై చేపట్టినచర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.జిల్లా అధికారులు ప్రజావాణికీ అందరు హాజరుకావాలని సూచించారు.ఈ కార్య క్రమంలో వివిధ శాఖలఅధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతు వినూత్న ఆలోచన పంట పొలాలలో దిష్టిబొమ్మ..




**నిజాంపేట,ఆగస్టు18(సూర్యరేఖ)** నరదిష్టి నుంచి తమ పంట పొలాలను కాపాడుకోవడానికి నిజాంపేట మండల కేంద్రంలో రాములుగౌడ్ అనే రైతు తన వ్యవసాయ పొలంలో దిష్టిబొమ్మను ఏర్పాటు చేశారు.గతంలో రైతులు పక్షుల నుండి పంటను కాపాడుకోవడానికి దిష్టిబొమ్మలను ఏర్పాటు చేసే వారిని ఇప్పుడు తమ పంట పొలాలకు నరదిష్టి తగలకుండా దిష్టిబొమ్మలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ఈ దిష్టిబొమ్మ ఏర్పాటు చేయడంతో దారినపోయే పలువురు బొమ్మను ఆసక్తిగా తిలకిస్తున్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే యువ మంచ్ అద్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి.




**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు18(సూర్యరేఖ)** మహాత్మా జ్యోతిరావు పూలే యువ యువ మంచ్ అద్వర్యంలో గోషామహల్ నియోజకవర్గం యందలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శ్రీసర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బీజేపీ గోషామాల్ డివిజన్ అధ్యక్షులు సోమరాజ్ సింగ్,అతిధిగా మహాత్మా జ్యోతిరావు పూలే యువ మంచ్ రాష్ట్ర అధ్యక్షులు కేయం.గురు చరణ్ పాల్గొని సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,అయన సేవలను మననం చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులకు పురస్కారాలను అందించి మాట్లాడుతూ...14వ శతాబ్దపు కాలంలో పాలకులు ఎదిరించి పిడుతులను కాపాడడానికి తెలంగాణ గడ్డపై ఒక మహాయోధుడు జన్మించినాడని,అతడే సర్వాయి పాపన్నగౌడ్ అన్నారు.బహుజన పోరాట యోధుడని,గొప్ప సామాజిక విప్లవకారుడు సర్వాయి పాపన్నగౌడ్ అన్నారు.అగ్రకులాల పాలకులు బహుజనులను అనగదొక్కుతున్న తరుణంలో సైన్యంతో దక్కన్ గడ్డపై బహుజనులకు రాజ్య స్థాపనకై కృషి చేసిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కె.శశికళ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి..

అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్



**ఉప్పల్,ఆగస్టు18(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని ఎన్జీఆర్ఐజీ క్యాపిటల్ వద్ద శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ మహోత్సవంలో ముఖ్యఅతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కార్పొరేటర్ గీతాప్రవీణ్ మాట్లాడుతూ...ఎన్జీఆర్ఐ అభయాంజనేయ స్వామి ఆలయం ఎంతో ప్రఖ్యాతి గాంచిన ఆలయమని,ఇక్కడ కోరుకున్న కోరికలు అన్ని నెరవేరుతాయని ఆ అభయ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె.వెంకన్న,ఆలయ చైర్మన్ దిక్కుమల్ల అంజయ్య గుప్తా, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నాయకులు కోకుండా జగన్,రామాంజనేయులు, శ్యామ్,డోనర్ సంతోష్ కుమార్ నంద,వేణుగోపాల్ రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్,అర్చకులు గంభీపురం రవీంద్ర శర్మ ,సంతోష్,మాజీ చైర్మన్లు లక్ష్మీనారాయణ నాగయ్య అంజయ్య,వెంకట్ రెడ్డి, నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్






**మందమర్రిలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతి వేడుకలు..**

**మందమర్రి,ఆగస్టు18(సూర్యరేఖ)** అణగారిన వర్గాల అభ్యున్నతికి,సామాజిక రాజకీయ సమానత్వం కోసం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన యోధుడు స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం మందమరి పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలోని శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి గౌడ కులస్తులు పూల మాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం మిఠాయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్,జిల్లా గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి మడిపల్లి వెంకటేశ్వర్ గౌడ్,లు మాట్లాడుతూ. బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని,పీడిత జనుల కోసం బహుజనుల ఆత్మ గౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు పాపన్నగౌడ్ అని కొనియాడారు.నేడు రాష్ట్రవ్యాప్తం గా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని,అలాగే బీసీ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గౌడ సోదరులు పెద్ద ఎత్తున జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నారని తెలిపారు.జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని కిలాస్పూర్ గ్రామంలో 1650లో జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ గోల్కొండ కోట నేలిన తొలి బహుజన మహారాజు అని,12 మందితో ప్రారంభించి 12000 మంది సైన్యాన్ని తయారుచేసి మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన గొప్ప వీరుడు పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. రాజ్యాంగం చట్టాలు లేని రోజుల్లోనే ప్రజల హక్కుల కోసం ఎదిరించి నిలబడిన వీరుడు పాపన్న గౌడ్ అని,ఆయన మన తెలంగాణలో పుట్టడం మనందరికీ గర్వకారణమని అన్నారు. సామాజిక రాజకీయ సమానత్వం కోసం కృషిచేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఆయన పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వడ్లకొండ కనకయ్యగౌడ్ బుర్ర ఆంజనేయులుగౌడ్ మడ్డి వేణుగోపాల్ గౌడ్, పోతునూరి ప్రభాకర్ గౌడ్,బండి శంకర్ గౌడ్,కత్తి నరసయ్యగౌడ్ నోముల వెంకన్నగౌడ్,దూలం రవి గౌడ్,వడ్లకొండ రంజిత్ గౌడ్,నోముల పోచగౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్,గుడిసెల శంకరయ్య,పంజాల రాజయ్యగౌడ్,శ్రీనివాస్ గౌడ్,జగదీష్ గౌడ్,రాజ్ కుమార్ గౌడ్,శేఖర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరచాలి

**బీ ఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్థం భాస్కర్ గౌడ్**

**ఉప్పల్,ఆగస్టు18 (సూర్యరేఖ)**సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతిని ఆదర్శనగర్ లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్సీ సెల్ చైర్మన్ ప్రీతం,రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్యదర్శి నేర్థం భాస్కర్ గౌడ్, లు హాజరై సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నేర్థం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ... సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో బీసీ బిడ్డలు వారి ఆత్మ గౌరవానికి ప్రతిరూపంగా రాజ్యాధికారం కోసం కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వంలో బీసీలకు రావాల్సిన హక్కుల కోసం ఉద్యమించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 42శాతం రిజర్వేషన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు.త్వరలో జరిగే సర్పంచ్,జెడ్పిటిసి ఎన్నికల్లో బీసీలకు 42 శాతం అమలు జరిగేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమానికి సత్యరాజ్ గౌడ్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో నవీన్, బజాజ్ జగన్ గౌడ్ గాయకుడు బిచ్చు నాయక్ కొంపల్లి రవీందర్ ముదిరాజ్,తెలంగాణ సంపత్, కరాటే ప్రసాద్ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీకాంత్ గౌడ్ మాస శేఖర్,పరమేష్,శ్రీనివాస్ గౌడ్,ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.







## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలో పాల్గొన్న అరుణ్ పటేల్,గౌడ సంఘం నాయకులు

**ఉప్పల్,ఆగస్టు18 (సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డినగర్ బస్టాండ్ లో సోమవారం ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మల్లేష్ గౌడ్,వేములకొండ వెన్నకన్నగౌడ్ శంకరయ్యగౌడ్,పూజారి సోమయ్య గౌడ్,కంకటి వినయ్ గౌడ్,ఆనంద్ గౌడ్,మల్లేష్ గౌడ్, బొండయ్యగౌడ్,రాంచందర్ గౌడ్,కృష్ణగౌడ్ పారశురాంగౌడ్,శ్రీకాంత్ గౌడ్,అరవింద్ గౌడ్ మధు గౌడ్,హరీష్ గౌడ్,సన్నీగౌడ్,వెంకటేష్ గౌడ్ సత్యనారాయణగౌడ్ కృష్ణగౌడ్ స్వామిగౌడ్ రమేష్ గౌడ్,ఐలేష్ గౌడ్,నరేష్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిళ్ళకంటి యాదయ్య,శ్రీరాములు, గడ్డం లక్ష్మారెడ్డి,ప్యాట మురళి,గడ్డం నర్సిమా మల్లయ్య, కిషోర్ వాసు నాయక్ రఘు ప్రకాష్ సంపత్ భాను, అరవింద్ అశోక్ పాషా శశి ముదిరాజ్ సుమిత్,హరీష్ గౌడ్,భాస్కర్, గౌడ్ నాయకులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బహుజనుల అగ్గి పోరాట సర్వాయి పాపన్న ఆయన చూపిన బాటలో మనమందరం నడిచి బీసీల హక్కుల కోసం పోరాడాలని పేర్కొన్నారు.





### ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా సభ్యులకు ఘన సత్కారం





**మంచిర్యాల,ఆగస్టు18(సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన అప్పసు రామన్న,ప్రధాన కార్యదర్శి పోతరవేణి శ్వాస తిరుపతి,కోశాధికారి ముక్కెర శ్రీనివాస్,లను మందమర్రి అంగడి బజార్ శ్రీశివ కేశవ ఆలయంలో ఆలయ కమిటీ ఆద్వర్యంలో వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు మందమర్రి పాత బస్టాండ్ వ్యాపార సంఘం అధ్యక్షులు వడ్లకొండ కనకయ్య గౌడ్ అధ్యక్షతన సోమవారం అంగడి బజార్ ఏరియా శ్రీశివ కేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారిని ఆలయ కమిటీ తరపున శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో శ్రీశివ కేశవ సంజీవ దేవాలయం మందమర్రి అంగడి బజార్ అధ్యక్షులు రంగ భూమయ్య,గౌరవ అధ్యక్షులు రాచర్ల రవికుమార్, ప్రధాన కార్యదర్శి రాచర్ల గణేష్,కోశాధికారి గడ్డం రామన్న,కమిటీ సభ్యులు.బట్టు నారాయణరెడ్డి, రంగ గురువయ్య,కేశెట్టి సత్తయ్య,ఆలయ పూజారి దిలీప్ శుక్ల, ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు పసుల వెంకటస్వామి,ప్రధాన కార్యదర్శి ఆడేపు అశోక్ కుమార్,కోశాధికారి బద్రి సతీష్,సిహెచ్ రవి,కుటుంబ భరోసా ఇంచార్జ్ నూనె సురేష్,తదితరులు పాల్గొన్నారు.

### భజనభారతి,భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో 24న భజన పోటీలు..



**నాంపల్లి,హైద్రాబాద్, ఆగస్టు18 (సూర్యరేఖ)** కార్వాన్ తాళ్లగడ్డ జఫార్ గూడ ప్రాంతంలో గల అన్నపూర్ణ దేవాలయంలో భజన భారతి మరియు భాగ్యనగర్ గణేష్ ఉత్సవసమితి ఆధ్వర్యంలో 24 ఆగస్టు 2025న ఉదయం 10 గం.నుండి మధ్యాహ్నం 3గం టల వరకు భజన పోటీలను నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర భజన భారతి కార్యదర్శి జొన్నకుంటి మధుసూధన్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జొన్నకుంటి మధుసూధన్ మాట్లాడుతూ...4విభిన్న విభాగాల భజన పోటీలు ఉంటాయని, పురుషులు స్త్రీలు బాలురు, బాలిక లకు పోటీలు ఉంటా యన్నారు.ప్రతి బృందంలో కనీసం 6 మంది సభ్యు లు ఉండాలని ప్రతి జట్టు పాల్గొనడానికి 10 నిమిషాల సమయం లభిస్తుం దని,ప్రతి విభాగం లోనూ ఉత్తమమైన మొదటి మరియు రెండవ జట్లు ఫైనల్స్‌కు ఎంపిక చేయబడతాయన్నారు.ఆసక్తి గల భజన బృందాలు తమ పేర్ల,లను రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని సూచించారు.లేదా 94939 67399 93476 96112, 9347696112,9398822069 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

### రాజేందర్ రెడ్డి అంతిమ యాత్రలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి..





**ఉప్పల్,ఆగస్టు18 (సూర్యరేఖ)** రామంతాపూర్ ఘటనలో మృతి చెందిన రాజేందర్ రెడ్డి కుటుంబాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పరామర్శించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.హబ్సిగూడ రవీందర్ నగర్ లోని రాజేందర్ రెడ్డి నివాసానికి పరమేశ్వర్ రెడ్డి చేరుకున్నారు.అనంతరం వారి బంధుమిత్రులతో కలిసి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్



**ఉప్పల్,ఆగస్టు18 (సూర్యరేఖ)** ఉప్పల్ బిజెపి అధ్యక్షుడు మార్నేని ఫణిందర్ ఆధ్వర్యంలో సోమవారం జిహెచ్ఎంసి ప్రజావాణిలో ఉప్పల్ సర్కిల్ డిసి రాజుని కలిసి డివిజన్లోని పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఫణిందర్ డిసి రాజుతో మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్లోని పలు కాలనీలలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని ఎక్కడపడితే అక్కడ గుంతలు తవ్వుతున్నారని వివరించారు.రానున్న వినాయక చవితి పండుగ సందర్భంగా మండపాలకి వినాయకుని ప్రతిమలు తీసుకురావాలంటే చాలా ఇబ్బందికరంగా మారాయని,కొన్నిచోట్ల రోడ్లు రిపేర్ చేసేటప్పుడు ప్రత్యామ్నాయ రోడ్డు కూడా దుర్వినియోగంగా ఉందని,ఎక్కడబడితే అక్కడ దుర్గంధం వాసన వస్తుందని శానిటేషన్ పనులు సక్రమంగా చేపట్టలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ సీనియర్ నాయకులు శ్రీధర్ గుప్తా, కార్యవర్గ సభ్యులు నవీన్,ఉదయ్,కార్తీక్,భాస్కర్ గౌడ్ దయాకర్, వెంకటేష్ గౌడ్,శ్రీనివాస్,భాస్కర్ బండారి గణేష్ సుధాకర్ కుమార్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ సూచించిన సలహాలు సూచనలు ఉద్యోగస్తులు పాటించాలి





**మల్టీ డిపార్ట్ మెంటల్ కమిటీ సమీక్ష సమావేశాలు**

**మందమర్రి,ఆగస్టు18(సూర్యరేఖ)** గని ఉద్యోగస్తులు సింగరేణి సంస్థ సూచించిన సలహాలు సూచనలు పాటించడం ద్వారా బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని,అందరూ నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను చేయడం వలన అనుకున్న లక్ష్యాలను చేరుకుంటామని,తమ పనితనాన్ని మెరుగుపరచుకోవడం వలన లక్ష్య సాధన సులువు అవుతుందని ఏరియ ఇంచార్జ్ జనరల్ మేనేజర్, కమిటీ చైర్మన్ ఆర్ విజయ ప్రసాద్ అన్నారు. సింగరేణి సంస్థ సి ఎండీ ఎన్.బలరాం ఆదేశానుసారం సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో నిర్వహిస్తున్న మల్టీ డిపార్టు మెంటల్ సమావేశాల్లో భాగంగా సోమవారం మందమర్రి ఏరియాలోని కెకె ఓసిపి గనిపై ఏరియ ఇంచార్జ్ జనరల్ మేనేజర్, కమిటీ చైర్మన్ ఆర్.విజయ ప్రసాద్, కమిటీ సభ్యులైన బాలాజీ భగవతిజా (డిజీఎంఈ అండ్ఎం) ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్ డీజీఎం (ఎఫ్ ఏ),పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ కె.కిరణ్ కుమార్ ఎస్.ఈ, (ఐఈ),లు పాల్గొని మందమర్రి ఏరియ కేకే ఓసిపి గని మొదటి,రెండవ,మూడవ షిఫ్ట్ లలోని ఉద్యోగస్తులందరికీ మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించారు.ఈ సమావేశంలో కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సాధించిన విషయాలను,ఉపరితల గని,భూగర్భ గనులలో యంత్రాల వినియోగం సింగరేణిలో అమలు చేస్తున్న సంక్షేమ,ఆర్థిక విషయాలను విపులంగా చర్చించారు. అదేవిధంగా కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు కంపెనీ ముందున్న సవాళ్లను లక్ష్యాలను సాధించడానికి చేయాల్సిన పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సీఎంఓఏఐ ఎస్.రమేష్ ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ కుమారస్వామి బాలాజీ భగవతిజా (డిజీఎంఈ ఎం),ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్ డీజీఎం (ఎఫ్ ఏ), ఎస్.శ్యాంసుందర్(ఏరియా పర్సనల్ మేనేజర్),కె కిరణ్ కుమార్, ఎస్ఈ (ఐఈ),కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య ,కేకే ఓసిపి ఇన్చార్జ్ మేనేజర్ శ్రీధర్ గౌడ్,సంక్షేమ అధికారి సందీప్,ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదేశాలతో కాలనీకి ప్రత్యామ్నాయ రోడ్డు సౌకర్యం




**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు.**


**నారాయణపేట,ఆగస్టు18(సూర్యరేఖ)** గత వారం రోజులుగా ఎడతెరపి లేకుండ కురుస్తున్న వర్షాలకు పేట కొండారెడ్డిపల్లి చెరువు క్రింద ఉన్నకాల్వలు నిండుగా పారుతుండడంతో పట్టణంలోని 9వార్డ్ పరిధిలోని లోతట్టు ప్రాంతమైన ప్రతిభ కాలేజీ వెనక పక్కన కాలనీలో ఉన్న రహదారి మూసుకు పోయి బ్రిడ్జి పై నుండి వర్షం నీరు పారడంతో కాలనీ వాసులకు ఈనెల 17వ తేదీ ఆదివారం నుండి రాకపోకలు నిలిచి పోయాయి.ఈ విషయం కాలనీ వాసులు ఫోన్ ద్వారా నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం పర్ణిక రెడ్డి దృష్టికి తీసుకెళ్ళడంతో వారి సూచన మేరకు సోమవారం ఉదయం హుటా హుటిన జిల్లా నీటి పారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బ్రహ్మానందరెడ్డి,ఎమ్మెల్యే వ్యక్తిగత పి.ఏ. చిట్టెం మాధవరెడ్డిలతోపాటు పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం,సీనియర్ నాయకులు గందే చంద్రకాంత్,వెంకుగౌడ్,మున్సిపల్ అధికారులు మేనేజర్ ఎండి అజీమ్,శనిటరీ ఇన్స్పెక్టర్ చెన్న కేశవులు,తదితరులు కలిసి కాలనీలో పర్యటించారు. లోతట్టు ప్రాంతాన్ని పరిశీలించారు.కాలనీ వాసుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.కాలనీవాసులకు రాకపోకలు కొనసాగించడానికి ప్రత్యాయంగా ఎస్సీ కాలనీ ద్వారా రోడ్డు యుద్ధప్రాతిపదికన జెసిబితో చదును చేసి,మట్టి వేయించి,రోడ్డు పనులను చేపట్టారు.వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండ అన్ని ఏర్పాటు చేస్తామని మున్సిపల్ అధికారులు తెలిపారు. బ్రిడ్జిపై నుండి నీరు పారడంతో ప్రజలు అటువైపు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. నారాయణపేట మున్సిపాలిటీకి వచ్చిన 15కోట్ల టియుఎఫ్ ఐడిసి నిధులతో బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధంచేయాలని ఎమ్మెల్యే ఫోన్ ద్వార అధికారులకు ఆదేశించారు.ఎడతెరపి లేకుండ కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అత్యవసరం అయితేతప్ప ఎక్కువగా బయట తిరోగొద్దని ప్రజలకు ఎమ్మెల్యే సూచించారు.

## చెరువులను సందర్శించిన అధికారులు..



**నిజాంపేట,ఆగస్టు18(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా రాత్రి కురిసిన వర్షాల నేపథ్యంలో చల్మెడలో లెవెల్ బ్రిడ్జి,వెంకటాపురం (కె)రోడ్ సైడ్ కల్వర్ట్,బచ్చురాజుపల్లి,నందిగామ చెరువులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజిరెడ్డి మండల ప్రత్యేక అధికారి దేవకుమార్ తహశీల్దార్ శ్రీనివాస్,ఇంచార్జి ఏంపిఓ వెంకటనరసింహరెడ్డి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇమద్ సందర్శించడం జరిగింది. ఈ భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే రైతన్నలు విద్యుత్ విషయంలో జాగ్రత్తలు చేపట్టాలన్నారు.

## శ్రీభక్త మార్కండేయ ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు..



**రామాయంపేట,ఆగస్టు18 (సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని శ్రీభక్త మార్కండేయ ఆలయంలో ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.శివపార్వతుల కళ్యాణం హోమం,అన్నదానం. శని భగవానుడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు చేపట్టారు.పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు కొనసాగాయి. గణపతి హోమం, రుద్రాభిషేకంతో మొదలైన పూజలు అన్నదానంతో ముగిశాయి.అంతకుముందు శివపార్వతుల కళ్యాణం,హోమం జరిగింది. అలాగే ఆలయంలోని నవగ్రహాల్లో ప్రధానమైన శని భగవానుడి విగ్రహాన్ని నూతనంగా ప్రతిష్టించారు.ఈ ఉత్సవాల్లో సంఘం అధ్యక్షులు మద్దెల రమేష్,రాష్ట్ర నాయకులు మద్దెల సత్యం,బల్ల యాదగిరి,బల్ల సుధాకర్, మోహన్,కర్రే నరేందర్,కైరంకొండ రాజమౌళి,కుమార్,గజం యాదగిరి సామల రవి,పూజారి బల్లరాజయ్య తోపాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకటాపూర్ లో ఆలుగు పారుతున్న కొత్త చెరువు



**నిజాంపేట,ఆగస్టు18(సూర్యరేఖ)** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నిజాంపేట మండలం వెంకటాపూర్ (కె)గ్రామంలోని కొత్తచెరువు నిండుకుండలా మారి అలుగు పారుతుంది.చెరువు అలుగు మారడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ సెల్ ఫోన్ లో సెల్ఫీలు దిగుతూ ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరంచెరువు నిండటంవేసిన పంట పొలాలు సమృద్ధిగా పండుతా యని రైతులు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు.

# సామాజిక సమానత్వం కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న





**కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్**

**ఉప్పల్,ఆగస్టు18 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ లోని నోవా బంకేట్ హాల్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న కమిటీ ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకుని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ. సర్దార్ సర్వాయి పాపన్న బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం సామాజిక రాజకీ య సమానత్వం కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని కొనియాడారు. కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న కమిటీ సభ్యులు నేర్దం భాస్కర్ గౌడ్ గజ్జల సత్యరాజ్ గౌడ్, భూత్కూరి నవీన్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి కోకొండ జగన్, రామాంజనేయులు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు ఆకర్షణీయంగా అర్థమయ్యే విధంగా విద్యను బోధించాలి






**మరికల్ మండల విద్యాధికారి మీర్జా కరీముల్లా**

**నారాయణపేట,ఆగస్టు18(సూర్యరేఖ)** రాష్ట్ర,జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు సోమవారం మరికల్ మండల కేంద్రంలో మండల స్థాయి బోధనాభ్యాస న సామాగ్రిమేళ నిర్వహించడం జరిగింది. ఈమేళ లో మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమి కోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు పాల్గొనడం జరిగింది ఈ మేళను ఉద్దేశించి మండల విద్యా ధికారి మీర్జా కరీముల్లా మాట్లాడుతూ... బోధనోప కరణాలను తరగతి గదిలో సమర్థ వంతంగా ఉపయోగిస్తూ బోధనను ఆకర్ష ణీయంగా పిల్లలకు అర్థమయ్యే విధంగా ఉపయోగించి వారి వారి సామర్థ్యాలను, అభ్యాసనంను మెరుగు పరిచేటట్లు ఉపయోగించాలని సూచించడం జరిగింది.ప్రతి విభాగంలో పాల్గొన్న ప్రథమ ద్వితీయ,విజేతలకు ప్రతి పాఠశాలకు జ్ఞాపికను ప్రశంస పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్ర మంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగరత్న మ్మ,బాల నారా యణ ఉన్నత పాఠశాల కులప్రధా నోపాధ్యాయు లు గోవర్ధన్‌గౌడ్, అర్జున్ మండల వనరుల కేంద్ర సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

# రామంతాపూర్ బాధితులకు ఎక్స్ గ్రేషియా






**సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి విషయాన్ని తీసుకెళ్లిన పరమేశ్వర్ రెడ్డి**

**బాధిత కుటుంబాలను పరామర్శించి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించిన మంత్రి శ్రీధర్ బాబు**

**ఉప్పల్,ఆగస్టు18 (సూర్యరేఖ)** రామంతాపూర్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది.ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లుగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.రామంతాపూర్ లో కరెంట్ షాక్ ఘటనలో ఐదుగురు మృతి చెందిన విషయం తెలిసిందే..ఈ నేపథ్యంలో బాధితులకు న్యాయం చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,సీఎం రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే మంత్రి శ్రీధర్ బాబు స్పందించి బాధిత కుటుంబాలను పరమేశ్వర్ రెడ్డి,బొంతు శ్రీదేవితో కలిసి పరామర్శించారు. ఈ మేరకు మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5లక్షల ఎక్స్రేషియా ప్రభుత్వం తరుపున నుంచి ప్రకటించారు.ఈ ఘటనలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులకు మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలని జీహెచ్ఎంసీ కమిషనర్,జిల్లా కలెక్టర్ కు మంత్రి ఆదేశించారు. ఇదే కాకుండా ప్రమాదానికి కారణ మైన విద్యుత్ తీగలను తక్షణమే తొలగించాలని సంబంధిత విభాగాల అధికారులకు సూచించారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**మెదక్ జిల్లా మాజీ ఎమ్మెల్సీ సేరి సుభాష్ రెడ్డి**



**రామాయంపేట,ఆగస్టు18 (సూర్యరేఖ)** మెదక్ జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోమవారం ఒక ప్రకటనలో మాజీ ఎమ్మెల్సీ సిరి సుభాష్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ సేరి సుభాష్ రెడ్డి మాట్లాడు తూ...గత నాలుగు రోజులు గా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయని వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని అన్నారు.ప్రజలు ఎవరు కూడా వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితులలో తప్ప ప్రయాణాలు చేయకూడదని తెలిపారు.వర్షాలు గాలులు ఎక్కువగా ఉన్న సమయంలో విద్యుత్ స్తంభాలు వైర్లు ట్రాన్స్ఫార్మర్లు తాకరాదని,కరెంటు ప్రమాదాల నుండి రక్షణ కోసం అందరూ సరైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇంకో రెండు రోజులు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సమాచారం మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఏదైనా సమస్య ఉంటే అధికారులను సంప్రదించి వారి సూచనలను,సహాయ సహకారాలను పాటించాలన్నారు.ప్రజలకు ఇబ్బందులు కలిగే చోట బీఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండి.వారికి సహాయ సహకారాలు అందజేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు.

## నేడు రామంతపూర్ బంద్ ను విజయవంతం చేయండి..

**మల్కాజ్గిరి పార్లమెంటరీ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,ఆగస్టు18(సూర్యరేఖ)**రామంతపూర్‌లో ఈనెల 17వ తేదీ సోమవారం శ్రీకృష్ణుని శోభాయాత్రలో జరిగిన విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్రేషియా ప్రభుత్వ ఉద్యోగ కల్పించాలని డిమాండ్ చేస్తూ 19వ తేదీ మంగళవారం బీఆర్ఎస్ పార్టీ రామంతపూర్ బంద్ కు పిలుపునిచ్చింది.ఆ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటరీ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి సోమవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఈ ఘటన పూర్తిగా విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వలన జరిగిందని స్పష్టంగా అర్థం అవుతోందని,నిరపరాధుల ప్రాణాలు బలైపోవడం తీవ్ర విచారకరమైన సంఘటన అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కృష్ణ యాదవ్ సురేష్ యాదవ్,శ్రీకాంత్ రెడ్డి,రుద్రవికాస్,రాజేందర్ రెడ్డి,లు కుటుం బాలకు సానుభూతి తెలుపుతూ,గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కాక్షించారు.ప్రభుత్వం వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రతి బాధిత కుటుంబానికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా, ఒక కుటుంబ సభ్యునికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రభుత్వం విషాద ఘటనపై పూర్తి బాధ్యత వహించాలని,బాధిత కుటుంబాలతో రామంతపూర్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. నిర్లక్ష్యానికి నిరసనగా గురువారం రామంతపూర్ బంద్ విజయవంతం చేయాలని ప్రజలు వ్యాపారవేత్తలు దుకాణదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి..

**లబ్ధిదారు ఈశ్వరయ్య**



**నారాయణపేట,ఆగస్టు18(సూర్యరేఖ)**మక్తల్ నియోజకవర్గంలోని నర్వమండలం,ఉందే కోడు గ్రామంలో ఇటీవల ఎడతెరిపి లేకుండ కురుస్తు న్న అధిక వర్షాలకు అదే గ్రామానికి చెందిన బోయ ఈశ్వరయ్య సగం ఇల్లు రాత్రి కూలి పోవడం జరిగింది.ఈ సందర్భంగా బోయ ఈశ్వరయ్య విలేకరులతో మాట్లాడుతూ...మిగి లినసగము ఇల్లు ఎప్పుడు పడిపోతుందో ప్రాణాలు అరచేతులో పెట్టు కొని జీవనం గడుపుతున్నామని పేర్కొన్నారు. కనుక ప్రభుత్వం స్పందించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరుచేయమని కోరారు.ఇల్లు కూలి ప్రాణనష్టం జరిగిన తర్వాత,ఇల్లు మంజూరు చేసిన లాభం లేదని,లబ్ధిదారుడు ఆవేదన వ్యక్తం చేశారు.

# కన్నాల ఎర్రగుంట చెరువు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలి






**వెంటనే దర్యాప్తు ప్రారంభించాలి,దోషులపై కఠిన చర్యతీసుకోవాలి..**
**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం...**
**రైతు కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్.**

**బెల్లంపల్లి,ఆగస్టు18 (సూర్యరేఖ)** బెల్లంపల్లి మండల కన్నాల గ్రామ ఎర్రగుంటచెరువుకు గండి కొట్టిన రియల్ ఎస్టేట్ యజమాన్యంపై సోమవారం మంచిర్యాల జిల్లా పాలన అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.బెల్లంపల్లి మండలం,కన్నల,గ్రామపంచాయతీ,పరిధి లో దాదాపు 6,దశాబ్దాలకు పూర్వం నుండి ఎర్ర చెరువు ఉంది.ఈ చెరువు కింద దాదాపు 50,60, ఎకరాలకుపైగా పొలాలు ఉండేటివి,మత్స్యకారులు చేపలు పెంచుకొని ఉపాధి పొందేవారు.మేతకు వెళ్లిన పశువులు,మేకలకు నీరు,పచ్చిక గడ్డి ఉండేది.ఇంతే కాకుండా ఈ చెరువు కట్ట వెంట 20,30 సంవత్సరాల తాటి చెట్లు ఉండి కళ్ళు తీసి అమ్ముకునే గీత కార్మికులకు ఉపాధినిచ్చేవి ఈ చెట్లను కూకటి వేళ్ళతో పీకేశారు,ఇటువంటి చెరువును రియల్ ఎస్టేట్ యజమాన్యం 2020,2021,కరోనా కాలాన్ని ఆసరా చేసుకుని మత్తడిని జేసిబిలు పెట్టి కూల్చి గండి కొట్టడమే కాకుండా చెరువు కట్టను పూర్తిగా ధ్వంసం చేసి భూమిని కబ్జా చేశారు. మత్స్యకారులు, గీత కార్మికులు,గ్రామ రైతులు రెవెన్యూ ఇరిగేషన్, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు స్పందించలేదు. ధ్వంసమైన చెరువును పరిశీలించిన దాఖలాలు లేవు.ఏకంగా డి.ఎం.ఎఫ్.టీ. నిధులతో ఈ వెంచర్ కు రోడ్డు కూడా వేయించారు. ఈ వెంచర్ చెరువు విషయంలో మాట్లాడిన అందరిని డబ్బులతో ప్రాలోభపెట్టి కొనేశారు,గత నాలుగు సంవత్సరాలుగా సంబంధిత అధికారులకు కూడా ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం వారు కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు లొంగిపోయారని అందుకే ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడం అనేది వారి లొంగుబాటును తెలియజేస్తున్నది. కావున ఎర్ర చెరువు మత్తడి ధ్వంసం,కట్ట ధ్వంసం, భూమి కబ్జా విషయాలపై సమగ్ర విచారణ జరిపి చెరువు ధ్వంసంనికి చెరువు భూమికబ్జాకు పాల్పడుతున్న వారిపై,వారికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా రైతు,కార్మిక సంఘాల ఐక్యవేదిక సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నది. లేనిపక్షంలో చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలకు సంబంధిత అధికారులు పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని తెలుపుతున్నామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.కలెక్టర్ ఈ విషయంపై వెంటనే స్పందించి చర్య తీసుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.మణి రామ్ సింగ్ తెలుగుదేశం బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు ఎండి.చాంద్ పాషా సిపిఐ ఎంఎల్.ఎంన్ డి రాష్ట్ర నాయకులు గోగర్ల శంకర్ శంకర్ ఏఐకే కెకెఎస్ రాష్ట్ర కార్యదర్శి. అంబాల మహేందర్,రాష్ట్ర నాయకులు ఎస్జికేఎస్ గోడిసెల లక్ష్మి,దుగుట రాజకుమార్ ఏఐకేకేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు చొప్పదండి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణయాదవ్ అంతిమ యాత్రలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి




**ఉప్పల్,ఆగస్టు18 (సూర్యరేఖ)** రామంతాపూర్ ఘటనలో మృతి చెందిన కృష్ణ యాదవ్ కుటుంబాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పరామర్శించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.రామంతాపూర్ ఓల్డ్ విలేజ్ లోని కృష్ణయాదవ్ నివాసానికి పరమేశ్వర్ రెడ్డి చేరుకున్నారు.అనంతరం వారి బంధు మిత్రులతో కలిసి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# రామాయంపేటలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతి వేడుకలు



**రామాయంపేట,ఆగస్టు18 (సూర్యరేఖ)** తెలంగాణ రాజ్యాధికారాన్ని సృష్టించిన గొప్ప వీరయోధుడు,గోల్కొండ కోటను ఏలిన ధీరుడు, బహుజన కులాల ఆశాజ్యోతి ప్రజలతో పాటు పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతి ఉత్సవాలను రామాయంపేట గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలతో వేడుకలు ప్రారంభమై అనంతరం గౌడ సంఘం సభ్యులు పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన పోరాట స్ఫూర్తిని,సమాజం కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ. సర్దార్ పాపన్నగౌడ్ గోల్కొండ కోటను కాపాడి తెలంగాణలో స్వయంపాలన కోసం పోరాడారని ఆయన నిజమైన ప్రజానాయకుడు అని,ఆయన పోరాటం తెలంగాణ చరిత్రలో స్వర్ణాక్షరాలతో నిలిచిపోతుందని వారు తెలిపారు.అలాగే ఆయనను ఆదర్శంగా తీసుకుని యువతరం సమాజ సేవ సమానత్వం,సామాజిక న్యాయం కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జయంతి సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో పేదలకు బట్టలు పంపిణీ,విద్యార్థులకు పుస్తకాలు అందజేయడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు.సమాజ హక్కుల కోసం,గౌడ కుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేయాలనే సంకల్పంతో జయంతి వేడుకలు ఉత్సాహభరితంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పల్లె శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులు కన్నాపురం కృష్ణగౌడ్, నాయకులు మదనాల సిద్ధ రాములు,ఐరేని పృథ్విరాజ్ గౌడ్,జంగంపల్లి శంకర్ గౌడ్ మధునాల స్వామి గౌడ్,కన్నాపురం యాదగిరి గౌడ్ జంగంపల్లి సంతోష్ గౌడ్,తుజాల నగేష్ గౌడ్,తుజాల శ్రీనివాస్ గౌడ్,బండారి మధుగౌడ్ మధునాల నాగరాజ్ గౌడ్, జంగంపల్లి శ్రావణ్ గౌడ్,వినయ్ గౌడ్, తుజాల రాజు జీవన్ గౌడ్, ఎర్రబట్టి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరపు లేకుండా కురుస్తున్న వర్షాలకు కూలిన ఇల్లు



**నారాయణపేట,ఆగస్టు18(సూర్య రేఖ):** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో మూడు రోజుల పాటు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాలకు దామరగిద్ద గ్రామానికి చెందిన దూల్లకాడి రాములు తండ్రి సాయప్ప మట్టి మిద్దె ఇల్లు ఆదివారం రాత్రి కూలిపోవడం జరిగింది.బాధితుడు రాములు మాట్లాడుతూ..ప్రభుత్వపరంగా తనను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు.ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అధికారులను మొర పెట్టుకున్నాడు.

## యూరియా కోసం రైతుల తిప్పలు..






**కొల్చారం,ఆగస్టు18(సూర్య రేఖ):** మెదక్ జిల్లా కొల్చారం మండలంలో యూరియా మందు కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదని కొల్చారం మండలానికి చెందిన వివిధ గ్రామాలు రైతులు ఆరోపిస్తున్నారు. సొసైటీలకు వెళ్లిన సొసైటీ చైర్మన్ రైతులు యూరియా గురించి అడగగా రేపుమాపు వస్తుందని కల్లబొల్లి మాటలు చెబుతున్నారని వివిధ గ్రామాల రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సొసైటీ చైర్మన్లు, యూరియా తెప్పించి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## బెల్లంపల్లి రాంనగర్ బ్రిడ్జిని సందర్శించిన బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్





**బెల్లంపల్లి,ఆగస్టు18(సూర్య రేఖ)** బెల్లంపల్లి హనుమాన్ బస్తీ రాంనగర్ బ్రిడ్జిని సబ్ కలెక్టర్ మనోజ్ సందర్శించారు.పరిస్థితిని సమీక్షించి మున్సిపల్ అధికారుతో మాట్లాడి రానున్న మూడు రోజుల్లో అల్పపీడనం వల్ల వర్షాలు ఎక్కువగా పడే అవకాశం ఉన్నందున వరదముప్పు ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి హాని జరగకుండా ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.అదేవిధంగా లోతట్టు ప్రాంత ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి సమస్య ఉన్న మున్సిపల్ సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ తన్నీరు రమేష్,ఎమ్మార్వో ఎల్.కృష్ణ,మున్సిపల్ డిఇ సాయి కిరణ్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోలు శ్రీనివాస్,మున్సిపల్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండగ శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి ఘనంగా పూజలు





**కొల్చారం,ఆగస్టు18(సూర్యరేఖ)** కొల్చారం మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో శ్రీలక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి ఏటా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించడం జరుగుతుందని గ్రామప్రజలు తెలిపారు శ్రావణమాసంలో చివరి సోమవారం భాగంగా ప్రతి సంవత్సరం లక్ష్మీ నరసింహస్వామి వారికి అభిషేకం అలంకరణతో పాటు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామప్రజల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు గ్రామ ప్రజలు సుభిక్షంగా సురక్షంగా ఆయురారోగ్యాలతో ఆర్థికంగా పాడి పంటలతో విరసిల్లాలని లక్ష్మీనరసింహ స్వామిని వేడుకు న్నామని గ్రామ ప్రజలు తెలిపారు.

# చిన్న అనంతగిరి శివాలయంలో ఘనంగా శ్రావణమాస చివరి సోమవారం పూజలు







**రాజేంద్రనగర్,ఆగస్టు17(సూర్యరేఖ)** ఆపరమశివుడి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని శ్రీప్రణవభక్త సమాజం హైదర్ గూడ అధ్యక్షులు మొంగ్ర నర్సింహా అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని చిన్న అనంతగిరి శివాలయంలో శ్రీప్రణవభక్త సమాజం హైదర్ గూడ అధ్యక్షులు మొంగ్ర నర్సింహా ఆధ్వర్యంలో ఆలయ పూజారి వెంకటేష్ పంతులు కరకంలచే శ్రావణమాసం ఆఖరి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం గణపతి పూజ పరమశివునికి అభిషేకం ఉమామహేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన తదుపరి గణపతి హోమము రుద్రహోమము నవగ్రహాల పూజలు ఆంజనేయ స్వామికి పూజలు పూర్ణాహుతి తర్వాత అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పుస్తకాల అశోక్ ఎస్.బీ.హరినాథ్,బర్ల మల్లారెడ్డి కొండమీది హరినాథ్ నారగూడెం మల్లారెడ్డి మ్యాదం రామేశ్వరరావు మ్యాదం మధుసూదన్ మొంగ్ర అయిలయ్య చిట్టి గారి చిన్న,ఎం.బాలు ఎస్.జయానంద్ రెడ్డి, యూ. శ్రీకాంత్ మ్యాదం రాము హోమం పెంటల భవిత సుధాకర్ రెడ్డి, సాబాద స్వప్న విజయ్ కుమార్ కాకులారం రాణీ కృష్ణ దంపతులు ఎస్.బీ. శ్రీనాథ్ ఎస్.అశోక్ సులిగే మల్లేష్,కే.కిరణ్ చారి సత్యనారాయణ ఎల్. వెంకటేష్,గొరిగె రాజు రావుల జగన్,శెట్టిగారి శేఖర్,కైలా రవీందర్ రెడ్డి జి.సురేందర్ రెడ్డి జీ.బల్వంత్ రెడ్డి,పుస్తకాల శేఖర్ రమేష్ కే.రాజు సంతోష్ రఘునందన్ శ్రీకాంత్ సులిగే రమేష్ సులిగే శ్రీనివాస్ ఇంద్రారెడ్డి నర్సింహా రెడ్డి పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యం-ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా





**మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం..**
**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్,ఆగస్టు18(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో సమస్యల పరిష్కారమే మా ఎజెండా అని నియోజకవర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గగన్ పహాడ్ లోని డ్రీమ్ వ్యాలీ పరిసర ప్రాంతాల్లో నూతన భూగర్భడ్రైనేజ్,నూతన సీసీ రోడ్డు కోసం ఆయన జలమండలి,జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కాలనీలో విస్తృతంగా పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. త్వరితగతిన అభివృద్ధి పనుల కోసం నూతన వాటర్ పైప్ లైన్లు,మంజూరు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది.వీలు అయినంత త్వరగా పై అధికారులతో మాట్లాడి పనులను ముందుకు సాగే విధంగా కృషి చేస్తానని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తామని అన్నారు.అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు.నియోజకవర్గంలోని ప్రజలు ఏ సమయంలో అయినా తన ఇంటి తలుపు తట్టి సమస్యలను విన్నవించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జోగి రవి,తలారి చిన్న,వల్లూరు శ్రీనివాస్,పుస్తకాల నందు టి.అజయ్ కుమార్ జేఎం శ్రీనివాస్ టి.పవన్ బబ్లూ,ఏన్ను శంకర్ రెడ్డి,జలమండలి మేనేజర్ ప్రసాద్ జీహెచ్ఎంసీ ఏఈ నరసింహ మూర్తి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్ బస్తీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం స్కీమున్ వెంటనే అమలు చేయాలి

**ఎంసిపిఐయూ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్**



**బెల్లంపల్లి,ఆగస్టు18(సూర్య రేఖ)** బెల్లంపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.అందులో భాగంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయాలని డిప్యూటీ తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.అనంతరం ఎంసీపీఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కుతుందని రాజీవ్ వికాసం పేరిట యువతను మోసం చేసిందని,ఇదిగో ఇస్తాము,అదిగో ఇస్తామని కాలయాపన చేసి యువతకు మాయమాటలు చెప్పి ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోమని,ఆన్లైన్లో ఒక్కొకరు రూ.100 నుంచి రూ.150 వరకు పెట్టుకున్నా కూడా ప్రయోజనం లేకుండా పోయిందని,అలా తెలంగాణ మొత్తంలో కొన్ని కోట్ల రూపాయలు యువత వృధా ఖర్చు చేసిందని రూ.50 వేల నుండి రూ.ఐదు లక్షల వరకు లోన్లు ఇస్తామని ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కసారిగా చేతులెత్తేయడం అనేది సిగ్గుచేటని అన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా రాజీవ్ యువ వికాసం స్కీమును మళ్లీ అమల్లోకి తేవాల ఒకవేళ రాజీవ్ యువ వికాసంను అమల్లోకి తేకుంటే యువతను పోగు చేసి మంచిర్యాల జిల్లాలోని యువకులతో అనేక ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## మార్వాడీ గోబ్యాక్ నినాదం హిందువుల చీల్చాలని హిందూ వ్యతిరేక శక్తులు కుట్ర..

**వెంకటేష్ యాదవ్..**



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు18(సూర్యరేఖ)** సెక్యూలర్ పార్టీల ముసుగులో మార్వాడీ గోబ్యాక్ నినాదంతో హిందూ వ్యతిరేక శక్తుల హిందువులను విడదీసి బలహీన పరిచే కుట్ర జరుగుతున్నదని భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా జియాగూడ డివిజన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ...హిందూత్వ ద్వేషులు అర్బన్ నక్సలైట్స్,జిహాధీలు మేధావుల ముసుగులో హిందువులను విడదీసి బలహీన పరిచే కుట్ర జరుగుతున్నదని అన్నారు.హిందూత్వ సపోర్టర్స్ అయినా మార్వాడిలపై గోబ్యాక్ నినాధంతో వేరు చెయ్యాలని చూస్తున్నాయన్నారు.ఇప్పుడు రోహింగ్యాలు దేశంనలు మూలల రాష్ట్రాలలో తిష్ట వేశారని,అది కూడ స్థానిక ముస్లిమ్స్ కాదని బెంగాల్ బీహార్ యూపి,జార?ండ్ తదితర రాష్ట్రాల పేరు చెపుతున్నారన్నారు. బాంగ్లాదేశ్ మాయన్మార్ నుండి అక్రమంగా జోరబడ్డరని,ఒక్క హైదరాబాద్ లోనే లక్షకుపైగా రోహింగ్యాలు ఉన్నారనేది ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయని,వీళ్ళ గురించి మాట్లాడే ధైర్యం అర్బన్ నక్సల్స్,సెక్యూలర్ మేధావులకు లేదన్నారు.వారితో వీళ్లకు సమస్య లేదు కానీ గుజరాత్ రాజస్తాన్, మార్వాడీలు వీళ్ళకి సమస్య అయ్యారా అని ప్రశ్నించారు. మేధావుల ముసుగులో ఉన్న హిందూ వ్యతిరేకులు మార్వాడిలను కాకుండా ఒక గ్రూప్ బ్రాహ్మినులను టార్గెట్ చేస్తే,ఇంకో గ్రూప్ కోమట్లను,మరో గ్రూప్ మార్వాడిలను టార్గెట్ చేస్తున్నదని అన్నారు.ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటె దేశంలోని వివిధ రాష్ట్రాలల్లో ఉన్న బాంగ్లాదేశ్ మాయన్మార్ నుండి అక్రమంగా చోరబడ్డ రోహింగ్యాలు ఏరి తరిమి వేయాలని డిమాండ్ చేసారు.

# భారీ వర్షాల నేపథ్యంలో మండలంలో పర్యటించిన ఎంపీడీఓ





**మందమర్రి,ఆగస్టు18(సూర్యరేఖ)** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ పర్యటించారు.సోమవారం మండలంలోని సారంగపల్లి, శంకర్ పల్లి,చిర్రకుంట గ్రామాల్లో స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆయన పరిస్థితులను పర్యవేక్షించి,లోతట్టు ప్రాంతాల ఇళ్లలోనీ ప్రజలను అప్రమత్తం చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో కుంటలు,వాగులు పొంగి పొర్లుతున్న నేపథ్యంలో ఆస్తి నష్టం ప్రాణనష్టం,పశు నష్టం చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.చిన్న చిన్న కల్వర్టు ప్రదేశాలలో నేటి ప్రవాహం ఎక్కువగా ఉన్న చోట ప్రజల రాకపోకలను నిలిపివేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే అధికారులకు సమాచారం అందించాలని ఆయా గ్రామాల ప్రజలకు సూచించారు.ఆయన వెంట ఎంపీఓ,గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

**వరద సహాయక చర్యల్లో పాల్గొన్న గ్రామ యువకులు**

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షం కారణంగా శంకర్ పల్లి గ్రామంలో భారీగా వరద చేరడంతో వరద సహాయక చర్యల్లో పాల్గొని గ్రామ యువత కీలక పాత్ర పోషించారు.వరద విపత్కర పరిస్థితి నుండి తక్షణ సామాజిక స్పృహతో యువత సమన్వయంతో ప్రతిస్పందించి గ్రామాన్ని సురక్షితంగా గట్టెక్కించి గ్రామ ప్రజలకు ఉపశమనం కలిగించారు.శంకర్ పల్లి గ్రామ పంచాయతీలో సోమవారం భారీవర్షం కురిసిన నేపథ్యంలో వరద ప్రవాహం ఎక్కువై ఇళ్లలోకి నీరు రావడం గ్రహించిన గ్రామ యువకులు అప్రమత్తమై నీరు ఇళ్లలోకి రాకుండా జెసిపి యజమాని సహాయంతో కాలువ తీసి నీరు నిలవకుండా చేసిన బిఆర్ఎస్ పార్టీ యువతను గ్రామ ప్రజలు అభినందించారు.

# వానలతో అతలాకుతలం



**హైదరాబాద్ :** వాతావరణశాఖ ముందుగా హెచ్చరించినట్లే తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వరుణుడు ప్రతాపం చూపిస్తున్నాడు. గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాల ప్రభావంతో పలు జిల్లాలలో లోతట్టు ప్రాంతాలు జలమయమైయ్యాయి. పంటలను వరద నీరు ముంచెత్తింది. వాగులు ,వంకలు ఉప్పొంగుతున్నాయి. నిజామాబాద్ జిల్లా మద్నూర్, డింగ్లీ , రామారెడ్డి మండలాల్లో కుండపోత వర్షాలకు శ్రీరామ్ సాగర్, నిజాం సాగర్ లకు భారీగా వరద పోటెత్తింది. రామారెడ్డి మండలంలోని లింగంపేట వద్ద పుల్కం వాగు, కాసుమత్త వాగులు ఉప్పొంగడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.మద్నూర్ ,డోంగ్లీ మండాల్లో వర్షం దంచికొట్టడంతో నింబూర్ వాడి గ్రామం జలదిగ్భంధంలో చిక్కుకుంది. నింబూర్ నుండి నింబూర్ వాడి మద్య వాగులు రహదారులను ముంచెత్తడంతో రాకపోకలు నిలిచిపోయాయి. కామారెడ్డి జిల్లాలో ఎడతెరిపి లేని వర్షాల ప్రభావంతో పది ఇళ్లు కూలాయి. నిజామాబాద్ జిల్లాలో వందకు పైగా చెరువులు నిండలుగా మారాయి. నిజామాబాద్, కామారెడ్డి కలక్టరేట్ లో వరద సహాయం కోసం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశారు. వరద ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో పోలీసులు పహారా కాస్తున్నారు.

**భద్రాద్రి, ములుగు జిల్లాల్లో రెడ్ అలర్ట్**

ఇదిలా ఉండే భద్రాద్రి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలకు భారీ వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండటంతో రెడ్ అలెర్ట్ ప్రకటించింది వా?తావరణశాఖ.భూపాలపల్లి జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉండటంతో ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించారు. సంగారెడ్డి, మంచిర్యాల, ఖమ్మం, నిర్మల్, ఆది?లాబాద్, హనుమకొండ, వరంగల్, కామారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు.కామారెడ్డి జిల్లా శెట్లూరు వాగుకు వరద పోటెత్తడంతో వాగులో చిక్కుకున్న ఐదుగురు గొర్రెల కాపురులలో ముగ్గరుని అతి కష్టంమీద రక్షించగలిగారు రెస్క్యూటీమ్. వాగు దాటే పరిస్దితి లేక 500కు పైగా గొర్రెలు వరద ప్రవాహం మధ్య చిక్కుకుపోయాయి. నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి శెట్లూరు వాగుకు వరద ఉధృతికొనసాగుతుండటంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది.

**బంగాళాఖాతంలో మరో అల్పపీడనం**

వాయివ్య బంగాళాఖాతంలో తాజా మరో అల్పపీడనం ఏర్పడంతో తెలంగాణపై ఆ ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. రేపు వర్షాల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలలో వర్షాల ప్రభావంతో పలు చోట్ల రోడ్లు కొట్టకుపోయాయి. కొమరంభీం జిల్లా సిర్పూర్ మండలంలో వార్ధా నది ఉప్పొంగుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో? సైతం విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మహబూబాద్ జిల్లాలో వరదల ప్రభావంతో ప్రాణనష్టం సంభవించింది. గంగారం మండలంలోని ఏడుపాముల జలపాతంలో ఓ యువకుడు గల్లంతైయ్యాడు. ఖమ్మం మున్నేరు వరద ఉధ్రుతి పెరుగుతోంది. మున్నేరు పరివాహక ప్రాంతాలల్లో రెడ్ అలెర్ట్ జారీ చేశారు అధికారులు.

**గిరిజన గ్రామాలకు నిలిచిన రాకపోకలు**

ములుగు జిల్లాలలో భారీ వర్షాల ప్రభావంతో జన జీవనం స్తంభించింది. అత్యవసర పరిస్దితిని విధించిన కలెక్టర్, స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. జంపన్న వాగు పొంగిపొర్లడంతో మేడారం పరిసర ప్రాంతాల్లో అనేక గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులకు సెలవులు రద్దు చేయడంతోపాటు ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలకు ఆటంకం కలుగకుండా చూడాలంటూ మంత్రి ఆదేశించారు. మంగపేట, కమలాపూర్ లో పలు కాలనీలను వరద ముంచెత్తింది.పొదుమూరు కాలనీ జలదిగ్బందంలో చిక్కుకుంది. ఈ ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేశారు.

# వీరత్వానికి, బహుజన రాజ్య స్థాపనకు అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వీరుడు పాపన్న గౌడ్

**ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**జగిత్యాల :** తెలంగాణ వీరత్వానికి, బహుజన రాజ్య స్థాపనకు, సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ ఆని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కొనియాడారు.సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు గొల్లపల్లి రోడ్డు చౌరస్తా లో ఆయన జయంతి వేడుకలో ఎమ్మెల్యే పాల్గొని పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూగొప్ప వారి సేవలు స్మరించుకోవడం ద్వారా నేటి యువకులకు వారి ఆశయాలు,వారి జీవనం ఆదర్శంగా ఉంటాయిన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కృషి చేస్తుందని ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద సైతం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిజర్వేషన్ అమలుకు ధర్నా కార్యక్రమం చేపట్టిందని అన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కూడా గౌడ కులవృత్తి రక్షణకై కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని ఇది ఒక గొప్ప కార్యక్రమం అన్నారు.గొల్లపెల్లి చౌరస్తాకు సర్వాయి పాపన్న చౌరస్తాగా నామకరణం చేయడం జరిగింది ని అన్నారు అన్ని వర్గాల అభ్యున్నతికి తన సహకారం ఎప్పుడూ ఉంటుంద ని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్య క్షులు,మాజీ లైబ్రరీ ఛైర్మెన్ డా చంద్ర శేఖర్ గౌడ్,ఆల్ఫోర్స్ విద్యా సంస్థల ఛైర్మెన్,కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి,గౌడ సంఘం సభ్యులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## వివాహిత అదృశ్యంపై కేసు నమోదు



**మందమర్రి,ఆగస్టు18(సూర్యరేఖ)** మందమర్రిలో ఓ వివాహిత కనిపించ కుండా పోయ్యింది.ఈ మేరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో ఎస్సై శివనీతి రాజశేఖర్ కేసు నమోదు చేశారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం. పట్టణంలోని రెండోవ జోన్ చిన్న మజీద్ ప్రాంతంలో నివసిస్తున్న కీర్తి శ్రావణి కుటుంబ కలహాలతో సోమవారం ఉదయం 11 గంటలకు మంచిర్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్ళి పోయిందని తన కొడుకు అనిరుద్ (8)ను కూడా తన వెంట తీసుకొని వెళ్ళిందని,ఆమె ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు చుట్టుపక్కల బంధువుల ఇండ్లలో ఆరా తీసినప్పటికీ ఎక్కడ ఆమె ఆచూకీ లభించకపోవడంతో ఆమె భర్త జక్కే సుమన్ పిర్యాదు మేరకు కీర్తి శ్రావణిపై అదృశ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్సై తెలిపారు.ఆమె ఆచూకీ వివరాలు తెలిసినవారు మందమర్రి ఎస్సై 8712656570,కీర్తి శ్రావణి భర్త జక్కే సుమన్ 9949532141 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

## బెల్లంపల్లి నియోజకవర్గం బోయపల్లి ఎస్సీ కాలనీలో పర్యటించిన కలెక్టర్ దీపక్ కుమార్



**బెల్లంపల్లి,ఆగస్టు18(సూర్య రేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండలం బోయపల్లి గ్రామ ఎస్సీ కాలనీని కలెక్టర్ దీపక్ కుమార్ సబ్ కలెక్టర్ మనోజ్ కలిసి సందర్శించారు.కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎస్సీ కాలనీలోని ఇళ్లల్లోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.అన్ని సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వాగులు పొంగేచోట ప్రజలు వెళ్లవద్దని,ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు,పోలీసు సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంగాయిపేట పెద్ద చెరువును సందర్శించిన...

**- మెదక్ అడిషనల్ కలెక్టర్ మంచు నాగేష్...**



**కొల్చారం,ఆగస్టు18(సూర్య రేఖ):** మెదక్ జిల్లా కొల్చారం మండలం సంగాయిపేట పెద్ద చెరువును మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ మంచు నాగేష్,కొల్చారం తహశీల్దార్ శ్రీనివాస్ చారితో కలిసి సోమవారం పరిశీలించారు.అనంతరం ఆయన సంగయ్యపేట రైతులతో కలిసి గతంలో సంగాయిపేట చెరువుకు గండిపడ్డ విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ..గత నాలుగు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా రైతులు అక్రమంతంగా ఉండాలని ఆయన సంగయ్యపేట గ్రామ ప్రజలకు సూచించారు.ఆయన వెంట కొల్చారం తహశీల్దార్ శ్రీనివాస్ చారి,సంగయ్య పేట గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను అవమానించిన మున్సిపల్ కమిషనర్ కాజా మొయినుద్దీన్‌ను సస్పెండ్ చేయాలి

**మొయినాబాద్ :** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు వార్డులో జాతీయ జెండాను అవమానపరచడాన్ని బిజెపి నాయకులు తీవ్రంగా ఖండిచారు. దీనికి కారణమైన మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ కాజా మోహిద్దిన్ వెంటనే సస్పెండ్ చేయాలని మున్సిపల్ ఆఫీస్ వద్ద ధర్నాకు దిగారు. కమిషనర్ డౌన్ డౌన్ భారత దేశంలో ఉండాలంటే వందేమాతరం పాడాల్సిందే, ఏక్ దో తీన్ చార్ కమిషనర్ ను లాత్ మార్ , అంటూ నినాదాలు చేసారు. బీజేపీ నేతలు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్న ఎంతోమంది మహనీయుల త్యాగ ఫలితమే అన్నా రు. ప్రభుత్వ అధికారిగా పని చేస్తూ జాతీయ జెండాను అవమానపరచడం చాలా సిగ్గుచేటు. బాధాకరమైన విషయమని ఇలాంటి వ్యక్తులను వెంటనే నిధుల నుండి బహిష్కరించాలని వారు డిమాండ్ చేశారు భారతదేశంలో పుట్టి ప్రభుత్వ అధికారి జాతీయ జెండాను అవమాన పరుస్తూ 12 గంటలకు జాతీయ జెండాను ఎగరవేయ కపోవడం అవమానించడమే అని అన్నారు.



# వేరే ఏదైనా పని చూసుకోండిరా బాబు

సోషల్ మీడియా వల్ల ఎంత ఉపయోగం ఉందో అంతే అనర్థాలు కూడా ఉన్నాయి. చాలామంది అదేపనిగా నెగిటివ్ కామెంట్స్ పెడుతుంటారు. విపరీతంగా ట్రోల్స్ చేస్తుంటారు. సెలబ్రిటీలు వీటి బారిన ఎక్కువగా పడుతుంటారు. కొందరు వీటిని లైట్ తీసుకుంటే మరికొందరు మాత్రం ఘాటుగా స్పందిస్తుంటారు. ఇప్పుడు అలానే 'మన్మథుడు' హీరోయిన్ కూడా బ్యాడ్ కామెంట్స్ పెట్టేవాళ్లకు అదిరిపోయే రిప్లై ఇచ్చింది. 'ఇద్దరు పిల్లల తల్లివి, కాస్త పద్ధతిగా ప్రవర్తించు.. 20 ఏళ్ల పిల్లవేం కాదు నువ్వు.. సర్జరీ చేసుకోకముందే బాగుండేదానివి, ఇప్పుడు బక్కపలుచగా ఉన్నావ్. ఇలాంటి కామెంట్స్ పెట్టే బదులు వేరే ఏదైనా పని చూసుకోండి. ఎందుకంటే వీటి వల్ల మీరు ఎలాంటి వాళ్లో అర్థమవుతోంది. అవును నాకు ముడతలు ఉన్నాయి. ఇప్పటివరకు సర్జరీలు చేసుకోలేదు. ఫిల్లర్స్ కూడా పెట్టించుకోలేదు. బొద్దుగా ఉన్నప్పుడు నాకే ఇబ్బందిగా అనిపించేది. ఇప్పుడు ఓకే కదా? జీవితంలో ఏం చేయడానికైనా టైమ్ అంటూ లేదు. కలలు కనండి. మీకు సంతోషాన్ని కలిగించే పని మాత్రమే చేయండి' అని అన్షు తన ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. యూకేలో పుట్టి పెరిగిన అన్షు.. 15 ఏళ్లకే ఇండస్ట్రీకి వచ్చింది. నాగార్జున 'మన్మథుడు' సినిమాతో పరిచయమైంది. తొలి మూవీతో హిట్ కొట్టింది. కానీ తర్వాత చేసిన రాఘవేంద్ర, మిస్సమ్మ చిత్రాలు ఫెయిలవడంతో తిరిగి యూకే వెళ్లిపోయింది. సైకాలజీలో మాస్టర్స్ చేసి సొంతంగా క్లినిక్ పెట్టుకుంది. 2011లో 24 ఏళ్ల వయసులోనే సచిన్ సాగర్ అనే వ్యక్తిని పెళ్లి చేసుకుంది. వీళ్లకు ఇద్దరు పిల్లలు కూడా పుట్టారు. అయితే చాన్నాళ్ల తర్వాత తెలుగులో 'మజాకా' మూవీతో అన్షు రీఎంట్రీ ఇచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో అన్షు రీఎంట్రీ సినిమా రిలీజ్ కాగా హిట్ కాలేదు. దీంతో ఈమె తిరిగి యూకే వెళ్లిపోయింది. అయితే గత కొన్నిరోజులుగా తన ఇన్ స్టా పోస్టుల్లో వస్తున్న నెగిటివ్ కామెంట్స్‌పై ఇప్పుడు సెటైరికల్‌గా స్పందిస్తూ పోస్ట్ పెట్టింది.

గ్లామరస్ లుక్‌లో అదరగొడుతున్న శ్రేయా చౌదరి





# థియేటర్స్‌లో ఉండగానే ఓటీటీలోకి..!

సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన లేటెస్ట్ మూవీ కూలీ. ఈ సినిమాకు లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా అభిమానుల అంచనాలను అందుకోలేకపోయింది. కూలీ సినిమాలో సూపర్ స్టార్ తో పాటు అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, సత్య రాజ్, అమీర్ ఖాన్, సౌబిన్ ఇలా చాలా మంది నటించారు. ఆగస్టు 14న కూలీ సినిమా విడుదలైంది. విడుదలకు ముందు ఈ సినిమా భారీ అంచనాలను క్రియేట్ చేసింది. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్ దగ్గర నుంచి టీజర్, ట్రైలర్ సినిమా పై అంచనాలు భారీగా పెంచేసింది. కానీ సినిమా విడుదలైన తర్వాత మాత్రం కూలీ సినిమాకు మిక్స్డ్ టాక్ వచ్చింది. సినిమాలో సూపర్ స్టార్ అదరగొట్టినా కూడా కూలీ సినిమా ప్రేక్షకులను అంతగా మెప్పించలేకపోయింది. ఇక కూలీ సినిమా ఇప్పటికే భారీగా వసూళ్లు రాబట్టింది. ఇప్పటికే ఈ సినిమా రూ. 200కోట్లవరకు వసూళ్లు రాబట్టింది. ఇక కూలీ సినిమా రిలీజ్ రోజే ఎన్టీఆర్, హృతిక్ రోషన్ నటించిన వార్ 2 సినిమా విడుదలైంది. దాంతో రెండు సినిమాల మధ్య క్లాష్ వచ్చింది కానీ ఆ సినిమా కూడా మిక్స్డ్ టాక్ సొంతం చేసుకుంది. ఇదిలా ఉంటే కూలీ సినిమా ఓటీటీ డీల్ ఫిక్స్ అయ్యిందని తెలుస్తుంది. త్వరలోనే కూలీ సినిమాను ఓటీటీలో రిలీజ్ చేయనున్నారని తెలుస్తుంది. ఇక కూలీ సినిమా ఓటీటీ రైట్స్ ను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుందని తెలుస్తుంది. అలాగే కూలీ సినిమాను సెప్టెంబర్ 27న నెట్ ఫ్లిక్స్ లో రిలీజ్ చేయనున్నారని అంటున్నారు. అయితే హిందీ వర్షన్ మాత్రం రిలీజ్ కు లేట్ అవుతుందని తెలుస్తుంది.సినిమా ఓటీటీలో విడుదలైన వారం రోజుల తర్వాత కూలీ హిందీ వర్షన్ ను విడుదల చేయనున్నారట. త్వరలోనే దీని పై క్లారిటీ రానుందని తెలుస్తుంది. ఓటీటీ రిలీజ్ కోసం చాలా మంది ఎదురుచూస్తున్నారు. ఇక కూలీ సినిమా కలెక్షన్స్ పరంగా కుమ్మేస్తుంది. తొలి రోజే దాదాపు రూ. 151 కోట్ల గ్రాస్ రాబట్టి కోలీవుడ్ ఇండస్ట్రీ రికార్డుగా నిలిచింది.



# థియేటర్స్ షేక్ అవ్వాల్సిందే..!

## అల్లు అర్జున్ సినిమాలో స్టార్ హీరోయిన్ పవర్ ఫుల్ పాత్ర

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలతో దూసుకుపోతూన్నాడు. మొన్నటివరకు టాలీవుడ్ టాప్ హీరోల్లో ఒకడైన అల్లు అర్జున్ పుష్ప సినిమాతో ఒక్కసారిగా పాన్ ఇండియా స్టార్ అయ్యాడు. సుకుమార్ డైరెక్షన్ లో అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమా అంచనాలను మించి సంచలన విజయం సాధించింది. పాన్ ఇండియా రేంజ్ లో విడుదలైన అన్ని భాషల్లో మంచి విజయాన్ని అందుకుంది. బన్నీ ఊర మాస్ అవతార్ లో అదరగొట్టారు. అల్లు అర్జున్ నటనకు ఏకంగా నేషనల్ అవార్డు కూడా వచ్చింది. ఇక ఆతర్వాత విడుదలైన పుష్ప 2 సినిమా కూడా భారీ విజయాన్ని అందుకుంది. పుష్ప 2 సినిమా ఏకంగా రూ. 1000కోట్లకు పైగా వసూల్ చేసి నయా రికార్డ్ క్రియాట్ చేసింది. ఇక ఇప్పుడు అట్లీ డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు అల్లు అర్జున్. మొన్నామధ్య అట్లీ సినిమా కు సంబందించిన ఓ వీడియో వదిలారు. ఆ వీడియోలో అల్లు అర్జున్ అట్లీ కలిసి హాలీవుడ్ మేకర్స్ ను కలవడం.. వీఎఫ్ఎక్స్ టీమ్ తో మాట్లాడటం చూపించారు. సినిమా హాలీవుడ్ రేంజ్ లో ఉంటుందని ముఖ్యంగా సూపర్ హీరోల కాన్సెప్ట్ తో మూవీ ఉంటుందని ఓ వీడియో ద్వారా చెప్పకనే చెప్పారు మేకర్స్. దాంతో ఈ ప్రాజెక్ట్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే ఈ సినిమా పై ఇప్పటికే చాలా రకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ సినిమాలో అల్లు అర్జున్ డ్యూయల్ రోల్ లో కనిపించనున్నారని అంటున్నారు. అంతే కాదు అల్లు అర్జున్ కు జోడిగా దీపికా పదుకొనె హీరోయిన్ గా నటిస్తుంది.ఈ అమ్మడితో పాటు మరో ముగ్గురు హీరోయిన్స్ కూడా ఉంటారని టాక్ వినిపిస్తుంది. ఇదిలా ఉంటే అల్లు అర్జున్ సినిమాలో రమ్యకృష్ణ కూడా నటిస్తున్నారని ఇప్పుడు ఫిలిమ్ సర్కిల్స్ లో వార్త చక్కర్లు కొడుతుంది. ఇప్పటికే రమ్యకృష్ణ చాలా మంది హీరోల సినిమాల్లో సహాయక పాత్రల్లో నటించి మెప్పించారు. అలాగే బాహుబలి సినిమాతో పాన్ ఇండియా క్రేజ్ సొంతం చేసుకున్నారు. ఇప్పుడు అట్లీ, అల్లు అర్జున్ సినిమాలో ఓ పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తారని ఇన్ సైడ్ టాక్. త్వరలోనే దీని పై క్లారిటీ రానుంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,